అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :48 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 26 - అక్టోంబర్ - 2025

## కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ



- బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు
- బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం
- ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ
- కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి
- ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హోంమంత్రి ప్రకటన

కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై

# మునిసిపాలిటీలకు రూ. 2,780 కోట్ల భారీ నిధులు

**ఒకేసారి రూ. 2,780 కోట్లు విడుదలబీ తక్షణమే పనులు మొదలు పెట్టాలని సీఎం ఆదేశం**

- టెండర్లను వెంటనే పిలిచి, పనులను ప్రారంభించాలని అధికారులకు సీఎం ఆదేశం.
- కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, విలీన గ్రామాలు ఉన్న పురపాలక సంఘాలకు అధిక ప్రాధాన్యం.
- 'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా పట్టణాలను 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దడం.
- రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన వేగవంతం కానుంది.



2లో

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం చారిత్రకమైన నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మినహా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల కోసం ఏకంగా రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఒకేసారి మంజూరు కావడం మిగతా..2లో

## అంగన్వాడీ సేవలు తెలంగాణ నేల నుంచే బీజం



2లో

- 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు
- మహిళా శిశు సంక్షేమ శాఖకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోం
- త్వరలో 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకం చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క
- చిన్నారుల కోసం 57 రకాల ఆట వస్తువులు, యూనిఫాంలు అందిస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు

: రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీ ప్రాంగణంలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన 181 మంది గ్రేడ్ వన్ సూపర్వైజర్లకు మిగతా..2లో

## మా మిత్రులుగా ఉండి, మాతో భోజనాలు చేసి... బీజేపీకి సహకరించారు: ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు

- రాజ్యసభ ఎన్నికల్లో మూడు సీట్లు గెలిచామన్న ఒమర్ అబ్దుల్లా
- కొందరి దగా వల్లే ఒక సీటు బీజేపీకి వెళ్లిందని విమర్శ
- తమకు మద్దతిచ్చిన కాంగ్రెస్, స్వతంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం



జమ్మూకశ్మీర్‌లో ఇటీవలే జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంతృప్తి, అసంతృప్తి రెండూ వ్యక్తం చేశారు. నాలుగు స్థానాల్లో మూడింటిని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) గెలుచుకోవడం సంతోషంగా ఉన్నప్పటికీ, మిగతా..2లో

## ఆ స్మగ్లర్లను చంపేస్తాం



అమెరికా తమపై ఒక కొత్త యుద్ధాన్ని సృష్టిస్తోందని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్ర ఆరోపణలు చేశారు. కరేబియన్ సముద్రంలోకి అమెరికా తన విమాన వాహక నౌకను పంపడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకే ఈ చర్య అని పెంటగాన్ చెబుతున్నప్పటికీ, ఇది తమను లక్ష్యంగా చేసుకున్న బలప్రదర్శనే అని వెనిజులా భావిస్తోంది.

## కవిత 'జనం బాట'.. నాలుగు నెలల సుదీర్ఘ యాత్ర.. కేసీఆర్ ఫొటో లేకుండానే ప్రజలలోకి!

- నిజామాబాద్ జిల్లా నుంచి నాలుగు నెలల పాటు పర్యటన
- కేసీఆర్ ఫొటో లేకుండా, జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి
- సామాజిక తెలంగాణ లక్ష్యంగా 33 జిల్లాల్లో పర్యటనకు రూపకల్పన



జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజ కీయ భవిష్యత్తుపై కీలక అడుగు వేశారు. 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించడం విశేషం. మిగతా..2లో

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం.. రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!



- రాజస్థాన్‌లో వెలుగుచూసిన భారీ బంగారు నిల్వలు
- బన్స్వారా జిల్లాలో మూడో బంగారు గని గుర్తింపు
- సుమారు 222 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించే అవకాశం
- దేశ డిమాండ్‌లో 25 శాతం తీర్చగలదని అంచనా
- బంగారంతో పాటు ఇతర ఖనిజాలు కూడా లభించే ఛాన్స్

## ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న తుపాను... కాకినాడ వద్ద తీరం దాటే ఛాన్స్



- ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం
- పశ్చిమ వాయవ్య దిశగా ఏపీ తీరం వైపు ప్రయాణం
- మంగళవారం నాటికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం
- మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరం దాటే సూచన
- తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ వేగంతో గాలులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ హెచ్చరిక

## 'మొంథా' తుపాను వస్తోంది... అప్రమత్తంగా ఉండండి

: సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్



- 'మొంథా' తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
- అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్
- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను
- గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో మిగతా..2లో

# ప్రవాసాంధ్రులకు రక్షణ కవచం రూ. 10 లక్షల భరోసా బీమా ప్రారంభం

**"ప్రవాసాంధ్ర భరోసా- మీ కుటుంబానికి ఇక చింత లేదు."**

- ప్రవాసాంధ్రులకు రూ. 10 లక్షల రక్షణ కవచం: భరోసా బీమా ప్రారంభం
- ప్రమాద మరణం లేదా శాశ్వత అంగవైకల్యానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం.
- దుబాయ్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పథకాన్ని ఆవిష్కరించారు.
- విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు సహా 18-60 ఏళ్ల ప్రవాసాంధ్రులందరికీ వర్తింపు.
- ఆసుపత్రి ఖర్చులకు రూ. 1 లక్ష, మహిళలకు ప్రసూతికి రూ. 50 వేలు అదనం.




అమరావతి : ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రతను ధ్యేయంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన 'ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని' ప్రారంభించింది. విదేశాల్లో జీవనం సాగిస్తున్న తెలుగు వారికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఏపీఎన్ఆర్టీ సొసైటీ (ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ) ద్వారా ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఈ ప్రతిష్ఠాత్మక పథకాన్ని మిగతా..2లో

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం



2లో

- ఢిల్లీలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు
- 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి
- ఏఐ-171 విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ
- దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన

"గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి మిగతా..2లో

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం..

# రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!

దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు బంగారు నిల్వల విషయంలో మరోసారి వార్తల్లో నిలిచింది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఆవిష్కరణతో బన్స్‌వారా.. దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది. భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు వెలుగుచూసిన అతిపెద్ద బంగారు నిల్వల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం. కంకారియా-గారా ప్రాంతంలో బంగారంతో పాటు రాగి, నికెల్, కోబాల్ట్ వంటి ఇతర విలువైన ఖనిజాలు కూడా లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్ని అనుమతులు లభించి, మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే, భారతదేశంలో బంగారం తవ్వకాలు జరిపే అతికొద్ది రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్ కూడా చేరుతుంది. అంతేకాకుండా, భవిష్యత్తులో దేశం మొత్తం బంగారం డిమాండ్‌లో 25 శాతం వరకు ఒక్క బన్స్‌వారా జిల్లా నుంచే సరఫరా చేసే సామర్థ్యం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదిలా ఉండగా, గతంలో భుకియా-జగ్‌పురా మైనింగ్ బ్లాక్‌ల కోసం ప్రభుత్వం నిర్వహించిన వేలంలో గెలిచిన సంస్థ.. అవసరమైన హామీ మొత్తాన్ని జమ చేయడంలో విఫలమైంది. దీంతో ప్రభుత్వం ఆ లైసెన్స్‌ను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ బ్లాక్‌ల కోసం మళ్లీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా, నవంబర్ 3న బిడ్లను తెరవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక రెవెన్యూ వాటాను చెల్లించే సంస్థకు మైనింగ్ లైసెన్సును కేటాయించనున్నారు.

## ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న తుపాను...

# కాకినాడ వద్ద తీరం దాటే ఛాన్స్

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం క్రమంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఇది మంగళవారం (అక్టోబర్ 28) రాత్రికి తీవ్ర తుపానుగా మారి, కాకినాడ సమీపంలో మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ నేపథ్యంలో కోస్తాంధ్ర జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. శనివారం ఉదయం 8:30 గంటల సమయానికి ఈ వాయుగుండం పోర్ట్ బ్లెయిర్‌కు 440 కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి ఆగ్నేయంగా 970 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతం గంటకు 7 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం (అక్టోబర్ 26) తీవ్ర వాయుగుండంగా, ఎల్లుండి (అక్టోబర్ 27) ఉదయానికి తుపానుగా మారనుంది. అనంతరం మరింత బలపడి మంగళవారం (అక్టోబర్ 28) ఉదయానికి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తుపాను తీరం దాటే సమయంలో గరిష్ఠంగా గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో, అప్పుడప్పుడు 110 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. "ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దు" అని ఆయన సూచించారు. కోస్తా తీర ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చ రిస్తున్నారు. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడే ఈ తుపానుకు 'మొంతా' అని నామకరణం చేశారు. ఈ పేరును థాయ్ లాండ్ సూచించింది. థాయ్ భాషలో 'మొంతా' అంటే 'సువాసన వెదజల్లే అందమైన పువ్వు' అని అర్థం.

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి...

## అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం

మొదటి పేజి తరువాయి

కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు. ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. ఏఐ-171 విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూూ×దీ%) అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (%×జూూ%) నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

## 'మొంథా' తుపాను వస్తోంది...


## అప్రమత్తంగా ఉండండి: సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

మొదటి పేజి తరువాయి

టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలెర్ట్‌ను ప్రస్తావిస్తూ, ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంటుందని సీఎం తెలిపారు. ముఖ్యంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దీని ప్రభావం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు ఉంటుందని, 80 నుంచి 100 మిల్లీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. "ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ప్రతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలి" అని చంద్రబాబు నిర్దేశించారు. తీరప్రాంత ప్రజలకు తుఫాన్ తీవ్రతపై అవగాహన కల్పించి, వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకే అప్పగించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా జలాశయాల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి విడుదలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలకు సిద్ధంగా ఉంచాలన్నారు. కాకినాడలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' సేవలను అందుబాటులో ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, నిత్యావసరాల పంపిణీ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో నష్ట నివారణ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ఆ స్మగ్లర్లను చంపేస్తాం

మొదటి పేజి తరువాయి



శుక్రవారం టెలివిజన్‌లో ప్రసంగించిన మదురో "వారు మరో అంతులేని యుద్ధాన్ని సృష్టిస్తున్నారు. మేం దానిని నివారిస్తాం" అని అన్నారు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ ఉద్రిక్తతలను మరింత పెంచాయి. వెనిజులాలో మాదకద్రవ్యాల స్మగ్లర్లపై దాడులు చేయడానికి కాంగ్రెస్ నుంచి యుద్ధ ప్రకటన అవసరం లేదని చెబుతూ, "వారిని మేం చంపేస్తాం. వాళ్లు చచ్చిపోతారు" అని ట్రంప్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. లాటిన్ అమెరికాలో 'నార్కో-టెర్రరిస్టుల'పై పోరు పేరుతో ఈ ఏడాది ఆరంభంలో ట్రంప్ ఈ సైనిక ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఒక విమాన వాహక నౌక, ఎనిమిది యుద్ధ నౌకలు, పలు %ఖీ%-35 స్టెల్త్ ఫైటర్ జెట్‌లను కరేబియన్ ప్రాంతంలో మోహరించారు. మాదకద్రవ్యాల రవాణా మార్గాలను దెబ్బతీయడమే లక్ష్యమని అమెరికా అధికారులు చెబుతున్నారు. అయితే, ఇప్పటివరకు అమెరికా జరిపిన దాడుల్లో పది పడవలు ధ్వంసం కాగా, 40 మందికి పైగా మరణించారు. వీరిలో చాలామంది సాధారణ మత్స్యకారులేనని స్థానిక ప్రభుత్వాలు, మృతుల కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. ఈ సైనిక మోహరింపును అమెరికా మరింత విస్తరిస్తోంది. వెనిజులా తీరానికి సమీపంలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోతో కలిసి సంయుక్త నౌకాదళ విన్యాసాలు నిర్వహించనున్నట్లు గురువారం ప్రకటించింది. అక్టోబర్ 26 నుంచి 30 వరకు యూఎస్ఎస్ గ్రేవ్లీ అనే గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్ పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో నిలపనుండగా, అమెరికా మెరైన్లు

# ప్రవాసాంధ్రులకు రక్షణ కవచం రూ. 10 లక్షల భరోసా బీమా ప్రారంభం

మొదటి పేజి తరువాయి




ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తమ దుబాయ్ పర్యటన సందర్భంగా అధికారికంగా ఆవిష్కరించారు. విదేశాల్లో వివిధ రంగాలలో పనిచేస్తున్న వలస కార్మికులు, ఉద్యోగులు, అలాగే ఉన్నత విద్య కోసం వెళ్లిన విద్యార్థులు అపారమైన కష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో,

వారికి భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ ఈ భరోసా బీమాను వినియోగించుకోవాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు.

### అన్ని వర్గాల వారికి వర్తింపు

ఈ పథకం కేవలం ఉన్నత స్థాయి ఉద్యోగులకే పరిమితం కాకుండా, విదేశాల్లోని అన్ని వర్గాల ప్రవాసాంధ్రులకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో దీనిని రూపొందించారు. గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న వలస కార్మికులు, డ్రైవర్లు, హౌస్ మేడ్స్, అలాగే వివిధ రంగాల్లోని ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఈ బీమాకు అర్హులు. దీని ద్వారా సుమారు 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ప్రవాసాంధ్రులు ఆర్థిక రక్షణ పొందవచ్చు.

### బీమా ద్వారా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం

ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం యొక్క ప్రధాన లక్ష్యం, దురదృష్టవశాత్తూ ప్రమాదం సంభవించినప్పుడు బీమా చేయబడిన వ్యక్తి కుటుంబానికి తక్షణ ఆర్థిక భరోసా కల్పించడం.

ఈ పథకంలో నమోదు చేసుకున్న వ్యక్తి ప్రమాదం కారణంగా మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం పొందినా వారి నామినీకి పది లక్షల రూపాయల (రూ. 10,00,000) ఆర్థిక సహాయం అందించబడుతుంది. అంతేకాకుండా, ప్రమాదం లేదా తీవ్ర అనారోగ్యం కారణంగా ఆసుపత్రి ఖర్చులకు అదనంగా రూ. 1 లక్ష వరకు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి ఖర్చుల కోసం రూ. 50 వేల వరకు చెల్లింపులు అందే అవకాశం ఉంది.

### నమోదు వివరాలు మరియు సహకారం

ప్రవాసాంధ్రులు ఈ పథకంలో సులభంగా నమోదు చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్‌లైన్ సదుపాయాన్ని కల్పించింది. నమోదు చేసుకోవడానికి ఆసక్తి ఉన్నవారు https://apnrts.ap.gov.in/insurance అనే ఏపీఎన్ఆర్టీఎస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే, ఏపీఎన్ఆర్టీఎస్ ద్వారా ఏర్పాటు చేయబడిన 24/7 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చు. ప్రవాసాంధ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

# మునిసిపాలిటీలకు రూ. 2,780 కోట్ల భారీ నిధులు



రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో ఇదే ప్రథమం. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,432 అభివృద్ధి పనులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.

### 1. తక్షణ టెండర్ల ప్రక్రియకు ఆదేశాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిధుల కేటాయింపుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంజూరైన పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని, పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా, వచ్చే సంవత్సరం మార్చి చివరి నాటికి చాలా వరకు పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించినట్లు తెలుస్తోంది. టెండర్లు పిలవడం దగ్గర నుంచి పనులు పూర్తయ్యే వరకు దశలవారీగా ఉన్నతాధికారులు ఈ పనుల పురోగతిని పర్యవేక్షించనున్నారు.

### 2. కొత్త పురపాలక సంఘాలకు అధిక ప్రాధాన్యం

ఈ నిధులను ఖర్చు చేసే విషయంలో ప్రభుత్వం ప్రాధాన్యతలను స్పష్టం చేసింది. ముఖ్యంగా, ఇటీవలే కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు మరియు సమీప గ్రామాలను తమ పరిధిలో విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత అధికంగా ఉన్నందున, ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి వంటి కీలకమైన పనులు మొదట చేపట్టాలని మార్గదర్శకాలు రూపొందించారు. కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్ల చొప్పున, కొత్త కార్పొరేషన్లకు రూ. 30 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేశారు.

### 3. 'గ్రోత్ హబ్'ల లక్ష్యంగా నిధుల కేటాయింపు

రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని ద్వితీయ శ్రేణి పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ నిధుల కేటాయింపు ఈ లక్ష్య సాధనలో కీలక అడుగుగా పరిగణించవచ్చు. వేగంగా పెరుగుతున్న జనాభా డిమాండ్‌ను, పట్టణీకరణ వేగాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులను బలోపేతం చేయడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ పథకం ద్వారా పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడ తాయని అధికారులు భావిస్తున్నారు.

### 4. పట్టణ స్థానిక సంస్థలకు మహర్దశ

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఇచ్చిన ప్రతిపాదనల మేరకు ఈ నిధులను అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (%ఖ×ణఖీ%) నుంచి కేటాయించినట్లు సమాచారం. ఈ నిధులతో మురుగునీటి కాల్వల నిర్మాణం, వీధి దీపాల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, పార్కులు, క్రీడా మైదానాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయంతో తెలంగాణలోని పట్టణ ప్రాంతాల రూపురేఖలు మారి, రాబోయే రోజుల్లో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

మొదటి పేజి తరువాయి

స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్ ను పక్కకి తీయాలని అనుకున్నాడు. శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు. కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

## అంగన్వాడీ సేవలు తెలంగాణ నేల నుంచే బీజం

మొదటి పేజి తరువాయి

నియామక పత్రాలను మంత్రి సీతక్క స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అంగన్వాడీ వ్యవస్థ మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తోందని ఆమె అన్నారు. ఐసీడీఎస్ సేవలకు ఈ దేశంలో ఇందిరా గాంధీ ప్రాణం పోశారని, మహిళలకు గౌరవం, చిన్నారులకు సంరక్షణ కలగాలని ఆమె ప్రారంభించిన అంగన్వాడీ సేవలు తెలంగాణ నేల నుంచే బీజం వేశాయన్నారు. 1970లో మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ సేవలు దేశవ్యాప్తంగా విస్తరించాయని గుర్తుకు చేశారు. అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రటరీ వరకు ఈ రోజు ఉన్న పదవులన్నీ ఇందిరా గాంధీ చలువే అని, ప్రతి మహిళ ఆమెకు రుణపడి ఉండాలని సీతక్క తెలిపారు. కొత్తగా నియమితులైన సూపర్వైజర్లకు సీతక్క మార్గదర్శనం చేశారు. వృత్తి ధర్మం ప్రజల ఆశలు, అవసరాలకు తగినట్లుగా ఉండాలని సూచించారు. ఒక్కో సూపర్వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత ఉంటుందని, ఎక్కడా చిన్న లోపం లేకుండా ఆ కేంద్రాలను పర్యవేక్షించాలని, పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని సూచనలు ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలను పౌష్టికాహారానికి మాత్రమే పరిమితం చేయకుండా చిన్నారులకు ప్రాథమిక విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. అమ్మ ఆప్యాయతకు నిలయాలుగా అంగన్వాడీ కేంద్రాలు మారుతున్నాయన్నారు. చిన్నారుల కోసం 57 రకాల ఆట వస్తువులు, యూనిఫాంలు అందిస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. మన దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంది.. కాబట్టి ప్రతి సూపర్వైజర్ తన వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో పాటించాలని ఆమె సూచించారు. తెలంగాణలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో సూపర్వైజర్లు కీలక పాత్ర పోషించాలంటూ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. త్వరలో 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకం చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు.

## మా మిత్రులుగా ఉండి, మాతో భోజనాలు చేసి...

## బీజేపీకి సహకరించారు: ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



మిత్రపక్షాల దగా కారణంగా ఒక సీటును బీజేపీకి కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనగర్‌లో విలేకరులతో ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. "నాలుగు సీట్లనూ గెలుచుకోవడానికి నేషనల్ కాన్ఫరెన్స్ అన్ని విధాలా ప్రయత్నించింది. కానీ, చిరకాలంగా మాతో కూటమిలో ఉన్న కొందరు మిత్రులు చివరి నిమిషంలో మాకు ద్రోహం చేశారు" అని ఒమర్ అన్నారు. "మాతో కూర్చుని, మాతో కలిసి భోజనం చేసిన వాళ్లే చివరికి బీజేపీ వైపు నిలబడటం దురదృష్టకరం. నేను వారి పేర్లు చెప్పదలుచుకోలేదు, ప్రజల ముందు వారే దోషులుగా నిలబడ్డారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా హంద్వారా ఎమ్మెల్యే సజ్జాద్ లోన్ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం బీజేపీ అవకాశాలకు స్పష్టంగా మేలు చేసిందని సీఎం పేర్కొన్నారు. "ఆయన కొన్ని కారణాల వల్ల ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నారు, కానీ ఆయన చర్య పరోక్షంగా బీజేపీకి లాభం చేకూర్చింది" అని ఒమర్ వివరించారు. ఈ సందర్భంగా ఎన్సీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్, స్వతంత్ర శాసనసభ్యులకు ఒమర్ అబ్దుల్లా కృతజ్ఞతలు తెలిపారు. "నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన ఒక్క ఓటు కూడా వృథా కానందుకు నేను సంతృప్తిగా ఉన్నాను" అని ఆయన అన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ, ఇతర పార్టీల సభ్యులతో సహా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్సీ నుంచి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు పార్లమెంటులో కీలక ప్రజా సమస్యలను లేవనెత్తుతారని ఆయన తెలిపారు. "జమ్మూకశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను వారు పార్లమెంటులో బలంగా వినిపిస్తారు. అలాగే, ఈ ప్రాంత ప్రత్యేక హోదాకు సంబంధించి మా అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని ముందుకు తీసుకెళతారు" అని ఒమర్ స్పష్టం చేశారు. మరోవైపు, వినూత్నమైన ఉద్యానవన కార్యక్రమాల ద్వారా కశ్మీర్ లోయలో పర్యాటక సీజన్‌ను పొడిగించినందుకు ఫ్లోరికల్చర్ విభాగాన్ని సీఎం ప్రశంసించారు. "కశ్మీర్‌లో వేసవి తర్వాత పూలు పూయవనే అపోహ ఉండేది. తులిప్ గార్డెన్‌తో పర్యాటక సీజన్‌ను ముందుగా ప్రారంభించి, గుల్-ఎ-దావూద్ గార్డెన్‌తో పొడిగించడం ద్వారా పర్యాటకాన్ని గణనీయంగా పెంచవచ్చని మేము గ్రహించాం" అని చెబుతూ, ఇందుకు కృషి చేసిన తోటమాలి, అధికారులందరినీ ఆయన అభినందించారు.

## కవిత 'జనం బాట'.. నాలుగు నెలల సుదీర్ఘ యాత్ర.. కేసీఆర్ ఫొటో లేకుండానే ప్రజలలోకి!

మొదటి పేజి తరువాయి



**25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు, దాదాపు నాలుగు నెలల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ముఖ్యంగా, తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా, ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళు లర్పించిన అనంతరం ఆమె నిజామాబాద్ బయలుదేరారు. మధ్యాహ్నం 1 గంటకు ఇందల్వాయి టోల్ గేట్ వద్దకు చేరుకుని, అక్కడి నుంచి బర్దిపూర్ మీదుగా జాగృతి కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీలో పాల్గొంటారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కార్యాలయం వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత, నవీపేట మండలం యంచలో ముంపు బాధితులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుంటారు. రాత్రికి నందిపేట మండలం సీహెచ్ కొండూరులోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించనున్నారు. 'సామాజిక తెలంగాణ' సాధనే లక్ష్యంగా 33 జిల్లాలను కవర్ చేసేలా కవిత తన యాత్రకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా మేధావులు, విద్యావంతులు, వివిధ వర్గాల ప్రజలతో సమావేశమై రాష్ట్ర భవిష్యత్తు, తన రాజకీయ కార్యాచరణపై చర్చించనున్నారు. ప్రజల ఆకాంక్షలు తెలుసుకుని, వారి అభీష్టం మేరకు నడుచుకుంటానని ఆమె చెబుతున్నారు. ఈ యాత్ర ద్వారా తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై కవిత ఓ స్పష్టతకు రానున్నట్లు తెలుస్తోంది. ప్రజలు కోరుకుంటే కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తానని ఆమె ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఫిబ్రవరి 13న యాత్ర ముగిసే నాటికి ఆమె కొత్త పార్టీ ఏర్పాటుపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.**

# జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మనోజ నియామకం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మల్లంపేటకు చెందిన మనోజా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నగరంలోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కవితను మర్యాదపూర్వకంగా కలిసిన మనోజా, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసం యువత ముఖ్యపాత్ర పోషించాలి, రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు మనోజా వంటి నాయకులు ముందుకు రావాలనీ అన్నారు. అనంతరం మనోజా మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు కవిత మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని సామాజిక సేవా కార్యక్రమాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ప్రజల ఆశీస్సులతో మాగంటి సునీత ఘనవిజయం సాధిస్తారు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళ్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని మధురనగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి నాయకులు అపార్ట్మెంట్ వాసులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, ఎమ్మెల్సీ మధు, కార్పొరేటర్ దేదీప్య రావు, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సహా పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్ల రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు, ప్రజలను మోసం చేసే విధానాలు గురించి స్పష్టంగా తెలియజేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకి ఆశీస్సులు అందించి ఘనవిజయం సాధింపజేయాలని నేతలు పిలుపునిచ్చారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలు వర్నిలో సైకిల్, బైక్ ర్యాలీ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ వర్ని మండల కేంద్రంలో వర్ని పోలీసు స్టేషన్ ఎస్. ఐ. యు.మహేశ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి జాకోరా ఎక్స్ రోడ్ వరకు పోలీసు సిబ్బందితో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21 (పోలీసు ఫ్లాగ్ డే)ను పురస్కరి%శీ%చుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో సైకిల్, బైక్ ర్యాలీ కార్యక్రమం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శనివారం ఉదయం వర్ని ఎస్ ఐ ఆధ్వర్యంలో సైకిల్ బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎందరో పోలీస్ సిబ్బంది ధైర్యంగా ఎదుర్కొంటూ నేరాల అరికట్టడం, మాదక ద్రవ్యాల అణచివేయడానికి, మహిళ భద్రతకు, తమ ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని, ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకున్న, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.


# గంజ్ లో గుర్తుతెలియని మహిళ మృతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక గంజు మార్కెట్ లో ఈనెల 10న ఒక గోల్డ్ షాప్ ఎదురుగా ఒక గుర్తు తెలియని మహిళా పడి ఉండగా స్థానిక దుకాణాదారుల సమాచారం మేరకు పోలీసులు 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి నిజామాబాద్ కు తరలించారు. డాక్టర్స్ చెక్ చేయగా ఈమె చనిపోయినట్లుగా నిర్ధారించారని టౌన్ -%×% పి.స్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రఘుపతి తెలిపారు. సుమారుగా 45 నుండి 50ఏళ్ల వయస్సు గల భిక్షాటన చేసుకునే మహిళగా గుర్తించినట్లు తెలిపారు. ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదని, ఆమె ఎడమ చేయి పైన గంగమ్మ అని పచ్చ బొట్టు రాసి ఉందని, గుర్తుతెలియని మహిళా మృతదేహం గురించి ఏమైనా సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ (ఫోన్ నెంబర్ 8712659714) లో సమాచారం అందించాలని ఆయన కోరారు.

# పేదింటి పెళ్లికూతురుకు బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకుల అండ

### 21000 రూపాయల నగదు ను అందజేసిన మండల పార్టీ నాయకులు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సోమొల్ల లలిత కూతురు అనూష వివాహానికి మండల బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజ్ బిసి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ లు కలిసి 21000/- రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కనకయ్య వార్డు సభ్యులు పరశురాములు మల్లేశం, శేఖర్, శ్రీశైలంలు గ్రామస్తులు రామ్మోహన్ రెడ్డి, బాలచంద్రం, భాస్కర్, ధోని పరశురాములు కర్ణాకర్, దావీదు, వెంకటేష్, జహంగీర్, ఎల్లం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జైతాపూర్ లో అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు



లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యే, కలెక్టర్







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్దిదారులు కూడా త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. పేదలకు అన్ని సదుపాయాలతో కూడిన సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు అందిస్తోందని అన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తున్నామని, ఐ.కె.పి, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు మంజూరు చేయిస్తున్నారని గుర్తు చేశారు. ఈ తోడ్పాటును అందిపుచ్చుకుని తన నియోజకవర్గంలోని జైతాపూర్ గ్రామంలో పది మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకున్నారని, మరి 60 ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం కావడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని హర్షం వెలిబుచ్చారు. కాగా, గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి విద్యుత్ వసతి, మహిళా శక్తి భవనాలకు టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎంపీడీఓ శంకర్ నాయక్, తహసీల్దార్ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అమరుడి కుటుంబానికి న్యాయం జరగాలి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ అమరవీరుల త్యాగాలకు తగిన గౌరవం ఇవ్వలేదని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని నిలదీశారు. అమరుల కోసం చేతులు ఎత్తి క్షమాపణ కోరుతున్నా, వారు ఏ ఆశయాల కోసం ప్రాణాలు అర్పించారో, ఆ ఆశయాలు నెరవేరలేదని ఆమె వ్యాఖ్యానించారు. గన్‌పార్క్‌లో తెలంగాణ అమరుల స్మారకానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కోసం 1200 మంది అమరులయ్యారు, వారిలో 580 కుటుంబాలకు మాత్రమే న్యాయం జరిగింది, ప్రతి అమరవీరుడి కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా, ఇవ్వకపోతే ప్రభుత్వాన్ని మార్చి అయినా న్యాయం జరిగేలా చేస్తానని స్పష్టం చేశారు. తమ జాగృతి సంస్థ "జనం బాట" పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పర్యటన చేపట్టనున్నట్లు వెల్లడించారు. "33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో ప్రజలను కలుస్తా, ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు విరామం లేకుండా పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. ఈ ప్రభుత్వానికి తెలంగాణ సోయి లేదు, తెలంగాణ తల్లి చేతుల్లోంచి బతుకమ్మను తీసేయడం మన గుండెల్ని మెలిపెట్టింది, మళ్లీ తెలంగాణ తల్లి చేతుల్లోకి బతుకమ్మ వచ్చే వరకు పోరాటం చేస్తానని గర్జించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడంపై కూడా అసంతృప్తి వ్యక్తం చేసిన కవిత, సామాజిక తెలంగాణ కోసం జాగృతి ఉద్యమాన్ని మరింత బలపరుస్తామని పేర్కొన్నారు. అందరూ బాగుంటేనే అందమైన బతుకమ్మ లాగా తెలంగాణ ఉంటుంది, ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కోసం 'జనం బాట' యాత్ర ప్రారంభిస్తున్నానని కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధికార ప్రతినిధి పడాల మనోజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు



నగరంలో సైకిల్, బైక్ ర్యాలీ పాల్గొన్న సిపి







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21 (పోలీసు ఫ్లాగ్ డే)ను పురస్కరి%శీ%చుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో సైకిల్, బైక్ ర్యాలీ కార్యక్రమం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శనివారం ఉదయం 9:30 గంటలకు పూలాంగ్ చౌరస్తా నుండి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య సైకిల్ బైక్ ర్యాలీ ప్రారంభించారు. పూలాంగ్ చౌరస్తా నుండి ప్రారంభమై బైక్ ర్యాలీ దేవి రోడ్డు చౌరస్తా- కోర్టు చౌరస్తా - గ్లామర్ హోటల్ చౌరస్తా - చెన్నైయ్ షాపింగ్ మాల్ చౌరస్తా- ఆర్.టి.సి బస్టాండ్ - ప్రభుత్వ హాస్పటల్- దేవిరోడ్డు చౌరస్తా -గాంధీ చౌక్ చౌరస్తా - నెహ్రూ పార్కు చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎందరో పోలీస్ సిబ్బంది ప్రగతి అంతర్గత భద్రత కాపాడటానికి నక్సలైట్లు, మతపరమైన విభజన శక్తులు, ఇతర సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ నేరాల అరికట్టడం, మాదక ద్రవ్యాల అణచివేయడానికి, మహిళ భద్రతకు, తమ ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. వీరి త్యాగాల వల్లనే ఈ రోజు దేశం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ కమిషనరేటు లో ప్రజల కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈ నేల చెరగని ముద్ర వేసిందని అన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని, ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకున్న, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా పోలీసు కుటుంబాలను పరమర్శించినట్లు తెలిపారు. మన పోలీసులు ఒకటే కుటుంబం వారు వేసుకున్న యూనిఫాం అందరికీ గర్వకారణమని వారి త్యాగాల వల్ల నేడు మనం గర్వంగా బతుకుతున్నామని కొనియాడారు. ఈ దేశం కోసం న్యాయం కోసం, ఎప్పటికీ తలవంచకుండా. పక్షపాతం లేకుండా, సేవా చేయడానికి మన హృదయలతో ప్రమాణం చేద్దామని పేర్కొన్నారు. అదే విధంగా ఈ నెల 29 న రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తామని, ఇందులో ప్రతీ ఒక్కరు పాల్గొన్నాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో అదనపు డిసిపి (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డిసిపి (ఎ.ఆర్) రామ్ చందర్ రావ్, నిజామాబాద్, ట్రాఫిక్ ఎ.సి.పిలు రాజా వెంకట్ రెడ్డి, మస్తాన్ అలీ, సి.ఐలు, రిజర్వు ఇన్స్ పెక్టర్లు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఎన్సిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల ఇండ్లు కూలగొట్టుడు తప్ప కాంగ్రెస్ చేసిందేమి లేదు









### ఓట్ల కోసం మీ ఇండ్లకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డులు చూపించాలి

### షేక్ పేట్ డివిజన్లో ఆశన్నగారి జీవన్ రెడ్డి విస్తృత ప్రచారం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్రంలో అధికారం చేతబట్టిన కాంగ్రెస్ పేదోళ్ల ఇండ్లు కూలగొట్టుడు తప్ప ఎవరికీ చేసిన మేలు ఏమీ లేదని, ఓట్ల కోసం మీ ఇండ్లకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డులు చూపించాలని స్థానికులను కోరుతూ షేక్ పేట్ డివిజన్లో ఆశన్నగారి జీవన్ రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బి.ఆర్.ఎస్. పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ షేక్పేట్ డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. పారామౌంట్ కాలనీలో ఆటో యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో బి.ఆర్.ఎస్. పార్టీలో చేరారు. వారికి జీవన్ రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారందరూ తమ పూర్తి మద్దతు బి.ఆర్.ఎస్ పార్టీకే ఉంటుందని ప్రకటించారు. అనంతరం ఆకీమ్నా కాలనీలో మైనారిటీ సోదరులతో, రిలయన్స్ జూబ్లీ అసోసియేషన్ సభ్యులతో జీవన్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని ఆదుకున్న ఘనత బి.ఆర్.ఎస్. పార్టీకే దక్కుతుందని వివరించారు."ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా, ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది" అని జీవన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఆరు గ్యారంటీలు వంటి హామీలను గాలికొదిలేసి, ఈ రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని 'కారు' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బి.ఆర్.ఎస్ గెలుపుతోనే అభివృద్ధి పనులు తిరిగి వేగవంతమవుతాయని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ ప్రచార కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు స్థానికులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.

# జగదేవపూర్ బస్టాండ్‌లో సౌకర్యాలు కరువు

నిరుపయోగంగా మరుగుదొడ్లు,మూత్రశాలలు

తాగునీరు లేక ప్రయాణికుల అవస్థలు

జగదేవపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యల తిష్ఠ

వసతులు కల్పించాలంటున్న ప్యాసింజర్లు







**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి.మండల కేంద్రంలో ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం మూడు సంవత్సరాల కిందట కొత్త బస్టాండ్ నిర్మించారు. ఈ బస్టాండ్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లు మూత్రశాలలు నిరుపయోగంగా మారాయి.దీంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు.ఇది పరిశుభ్రత మరియు ఆరోగ్యం పరంగా కూడా సమస్యలను కలిగిస్తుంది,అలాగే బస్టాండ్ లో తాగునీటి సౌకర్యం లేదు.కూర్చోవడానికి బెంచీలు లేవ్వు మంచినీటి సౌకర్యం లేదు ఎన్నో సమస్యలతో ప్యాసింజర్లు శతమాతమవుతున్నారు. జగదేవపూర్ మీదుగా ప్రజ్ఞాపూర్ గజ్వేల్ హైదరాబాద్ సిద్దిపేట కరీంనగర్, కొండపోచమ్మ కొమురవెల్లి భువనగిరి యాదగిరిగుట్ట ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రయాణాలు చేస్తుంటారు. నియోజకవర్గంలోని దినదిన అభివృద్ధి చెందుతూ కేంద్ర బిందువైన జగదేవపూర్ మండలంలో ప్రయాణం కోసం నిర్మించబడిన బస్టాండ్ లో మాత్రం ప్రజలకు కనీస తాగునీరు కూర్చునేందుకు బెంచీలు కూడా లేని పరిస్థితి ,బస్టాండు నిర్మాణ సమయంలో నిర్మించిన మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మించి అర్ధాంతరంగా వదిలేశారు.ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. అంతేకాకుండా బస్టాండ్ ఆవరణలో ప్రైవేటు వాహనదారులు ఇష్టం వచ్చినట్టు పార్కింగ్ చేయడంతో బస్సులు తిరిగేందుకు వీలు లేకుండా పోయి డ్రైవర్లు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో మందు బాబులు మద్యం సేవించి బస్టాండ్ లో సీసలు వాటర్ ప్యాకెట్లు వేసి వెళు_న్నారు. సంస్థకు ప్రయాణికులే దేవుళ్ళు అంటూ ప్రచారం చేసే అధికారులు బస్టాండ్ లో నెలకొన్న సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఈనెల ???? న పెన్షనర్ల ధర్నా జయప్రదం చేయండి

పెన్షనర్లకు ఎస్జిపిఏటి పిలుపు




**అక్షర విజేత ఖమ్మం :** 2024మార్చి నుండి ఉద్యోగవిరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన ఉద్యోగ విరమణ బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 27 న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పెన్షనర్ల ధర్నా ను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)రాష్ట్ర కార్యదర్శి వి. మేరిఏసుపాదం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లకు పిలుపిచ్చారు. శనివారం స్థానిక కృషిభవన్ లో పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన ఉద్యోగ విరమణ బకాయిలు రాక పలువురు పెన్షనర్లు తనువు చాలించారని, ఇప్పటికైనా పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024మార్చి నుండి పదివేలమంది కి పైగా ఉద్యోగ విరమణ చేసారని, ప్రభుత్వ చర్యలవల్ల పదివేల కుటుంబాలు ఆర్థిక సమస్యల వలయంలో చిక్కుకున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉద్యోగవిరమణ బకాయిలు తీసుకోకుండా నలుగురు తనువు చాలించారని ఈ మరణాలకు రాష్ట్ర ప్రభుత్వం భాద్యత వహించాలని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అన్నారు.భారతదేశ చరిత్రలో పెన్షనర్ల మరణాలతో తెలంగాణ కొత్త చరిత్ర సృష్టించిందని, ఇప్పటికైనా పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లింపులు చేయటం ద్వారా పెన్షనర్ల మరణాలు నిలువరించాలని పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి రాయలరవికుమార్, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, కెశరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు,మహిళాకార్యదర్శులు బికృష్ణకుమారి, తాడిఅంజలి, కొట్టెఅన్నమ్మ, జిల్లాకార్యదర్శులు రాధాకృష్ణమూర్తి, ప్రసాదరావు, మధుకర్ రెడ్డి, నాగప్రసాద్, కృష్ణారావు, సుధాకర్, ఆళ్ళరామారావు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ తోనే విద్యార్థుల భవిష్యత్తు







ఘనంగా కే యం డి సి లో ఫ్రెషర్స్ డే వేడుకలు.






**అక్షర విజేత ఖమ్మం :** ప్రతి విద్యార్థికి డిగ్రీలోనే తమ భవిష్యత్తును ఎంచుకొనే అవకాశం ఉందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ స్పష్టం చేశారు. శనివారం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు టెన్త్, ఇంటర్ వరకే మీ తోడు ఉంటారని అదే డిగ్రీలో మీ భవిష్యత్తును నిర్ణయించుకునేది మీరేనని చెప్పారు. డిగ్రీలో మంచి నడవడిక సక్రమమైన మార్గంలో వెళితే మీ భవిష్యత్తు బాగుంటుందనిఅన్నారు. సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఇందుకోసం ప్రణాళిక ప్రకారం ఎంచుకున్న లక్ష్యాన్ని చేదిస్తే విజేతలు మీరే అవుతారని కొనియాడారు. టాస్క్ మేనేజర్ టీ దినేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి నైపుణ్య స్కిల్స్ ను పెంపొందించుకోవాలని దీనిద్వారా ఎంతో వ్యక్తిగతంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయి అన్నారు. కళాశాల చైర్మన్ ఎం. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికాకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు కీర్తి తీసుకువచ్చే విధంగా ఎదగాలన్నారు. కళాశాల సెక్రటరీ%ఽ% కరస్పాండెంట్ కోట. అప్పిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారు ఎదిగిన మాదిరిగానే ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా ఎదగాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వి. రమణ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సక్రమమైన మార్గాన్ని ఎంచుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకున్నాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధవిభాగాలఅధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి




రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారీగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ "ఎ" లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "బి" లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "సి" లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "డి" లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి "ఎ" జాబితాను బి.ఎల్.ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, కేటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి "ఎ" కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ.ఈ.ఆర్.ఓ ల ఆధ్వర్యంలో బిఎల్ఓ సూపర్ వైజర్లు, బిఎల్ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, బిఎల్ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదట కేటగిరి ఎ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి ఎ కు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 50 శాతం మ్యాపింగ్ పూర్తయ్యిందని అన్నారు. ప్రతి రోజూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు ధన్వాల్, సిబ్బంది సాత్విక్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధన జరగాలి జగిత్యాల శాసనసభ్యు డా:ఎం. సంజయ్ కుమార్





**అక్షర విజేత,రాయికల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పటిష్టానికి ఎన్నో విధాలుగా కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 17 లక్షల రూ:ల నిధులతో కళాశాల మౌలిక వసతులకల్పన అభివృద్ధి పనులకు శనివారం రోజున జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డా:ఎం. సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ మాట్లాడుతూ తల్లితండ్రులు నిత్యం పిల్లలను కనిపెడుతూ చదువులో వారిని ప్రోత్సహించాలని, ఫీజు రీయంబర్స్ మెంట్ పథకంతో ప్రభుత్వ కళాశాలల్లో కొంత విద్యార్థుల సంఖ్య తగ్గిందని, ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలలోవిద్యా బోధన జరగాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రిగా ఉన్న మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అత్యధిక నిధులు వెచ్చిస్తున్నారని తెలిపారు. కార్యక్రమ అనంతరం కళాశాల విద్యార్థులు బస్సు సౌకర్యం కోసం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి,ఇరిగేషన్ ఈ ఈ హెచ్ ఖాన్, ఫ్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హనుమాన్లు, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్, నాయకులు గన్నే రాజారెడ్డి, కోల శ్రీనివాస్, కొండూరిరవీందర్ రావు సామర్ల వేణు, మోర రామ్మూర్తి, శ్రీనివాస్ గౌడ్,గంగారెడ్డి మరియు మండల, పట్టణ నాయకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తా

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో డివిజన్లకు ఇన్‌చార్జిగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తామని, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని జూబ్లీహిల్స్ పరిధిలోని ఎనిమిది డివిజన్లకు ఇన్‌చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని విశ్వసిస్తున్నామని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చని తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తామని, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈసందర్భంగా తనకు పార్టీ అధిష్టానం ఎంతో బాధ్యతగా తనకు కేటాయించిన ఎనిమిది డివిజన్లలో ఇంటింటికి తిరిగి పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డివిజన్ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షులు, బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ బాస్ షోను వెంటనే ప్రభుత్వం నిషేధించాలి

సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :** బిగ్ బాస్ షో ను వెంటనే నిషేధించాలని మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిగ్ బాస్ షోలో సన్నివేశాలు అసభ్యకరంగా ఉంటున్నాయని,దానిలో చూపిస్తున్న ఆటలు విలువలను నాశనం చేస్తున్నాయని ఆరోపించారు.మహిళా ప్రజా సంఘాలు తమ పోరాటానికి అండగా ఉంటున్నాయన్నారు. దాన్ని చూడడం వల్ల విద్యార్థులు, యువత పెడదోవ పడుతుందన్నారు. అసభ్యకరమైన సన్నివేశాలు చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రీవ్యూ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిగ్ బాస్ షో నిషేధించేంతా వరకు తమ పోరాటం ఆగదన్నారు.

# నూతన సీఈఓ అరవింద్ కుమార్ ను సత్కారించిన బీ ఆర్ ఎస్ నేతలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నూతన సీఈఓగా నియమితులైన అరవింద్ కుమార్ ద్వివేదిని స్థానిక బీఆర్ఎస్ నేతలు సత్కరించారు. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన అయనను బోర్డు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు జె.లోకనాథం, పాండు యాదవ్, పి.శ్యామ్ కుమార్, అనితా ప్రభాకర్, నళిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**అక్షరవిజేత బయ్యారం :** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బయ్యారం సింగిల్ విండో మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి శనివారం బయ్యారం మండలంలో నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.గురిమల్ల గ్రామంలో నూతన ఇదిరమ్మ ఇళ్ళను పరిశీలించి గ్రామవాసులు గత నెల రోజుల క్రితం ఆటో బోల్తా పడి గాయాల పాలై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న బాధితులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు.వినోభానగరం,గౌరారం గ్రామంలో నూతన ఇదిరమ్మ ఇళ్ళను పరిశీలించారు.రోడ్డు ప్రమాదానికి గురైన గౌరవరం గ్రామానికి చెందిన సింగనబోయిన రాంబాబును పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.అనంతరం బయ్యారం రైతు వేదికలో జరిగిన పోషణ మాస ఉత్సవాలల్లో పాల్గొని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేసారు.ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే చైర్మన్ తో పాటు ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, వేల్పుల శ్రీనివాస్, రసమల్ల నాగేశ్వర్ రావు, తాడబోయిన ప్రభాకర్ యాదవ్, వేంకటపతి, తొట్టి క్రిష్ణ,ఆవుల లింగయ్య, వజ్జ సమ్మయ్య, సేత్య, ఉపేందర్ ,ప్రదీప్, రమేష్, శ్రీకాంత్, శంకర్,సునీల్, లక్ష్మయ్య పాల్గొన్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో నాగుల చవితి సందర్భంగా పోటెత్తిన భక్తులు




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రం రెడ్డి గుడి శ్రీ నాగలింగేశ్వరాలయం లో శనివారం నాగుల చవితి సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు పానుగంటి భద్రయ్య సూర్యోదయ సమయంలో మొదట గణపతి పూజతో పూజా కార్యక్రమం మొదలుపెట్టి శ్రీ నాగలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా నాగుల చవితి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల నాగేంద్ర స్వామి పుట్టకు భక్తులుఅభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్య లో పూజా కార్యక్రమంలో పాల్గొని నాగేంద్ర స్వామి వారికి పాలు, పండ్లు, పూలు సమర్పించారు. పూజా కార్యక్రమం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న కార్తిక పౌర్ణమి రోజు ఆలయంలో సాయంత్రం 10,000 దీపాలతో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఏటా నిర్వహించే దీపోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఆలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

పాఠశాలపై దర్యాప్తు చేసి చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య పాఠశాలపై దర్యాప్తు చేసి చెట్టరీత్య తగు చర్యల తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని శనివారం కలిసి ఇబ్రహీంపట్నంలోని వివాదాస్పద శ్రీ చైతన్య పాఠశాలపై భూముల పరిరక్షణ సమితి సభ్యులు మొలుగు శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఉన్న పాఠశాలని తక్షణమే సిస్ చేయాలని గత నెలలో జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు ఉత్తర్వులు జారీ చేసిన నేటికీ ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చానని శ్రీనివాస్ తెలిపారు. ఏదైనా చిన్న ప్రమాదం జరిగిన వందల సంఖ్యలో పిల్లల ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఇట్టి పాఠశాలని సందర్శించి పిల్లల ప్రాణాలని కాపాడాలని ఫిర్యాదు చేశారు. నిన్న జరిగిన బెంగుళూరు బస్సు ఘటనని ఉదాహరణగా చేసుకొని తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ని విజ్ఞప్తి చేశానని తెలిపారు. మండల ఎంఈఓ హీర్యానాయక్ స్థానిక శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయడం పలు అనుమానాలకు తావిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య పాఠశాలపై దర్యాప్తు చేసి చెట్టరీత్య తగు చర్యల తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి హామీ ఇచ్చారు.

# తెలంగాణ నాయిబ్రాహ్మణ ఐక్యవేదికజిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు ఎన్నిక





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ నాయిబ్రాహ్మణ సంఘం ఐక్యవేదిక ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష,కార్యదర్శులను రాష్ట్ర కమిటి శనివారంఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా అధ్యక్షులుగా ఖమ్మం పట్టణానికి చెందిన నంద్యాల నరసింహరావు, కార్యదర్శిగా రావులపాటి శ్రీనివాస్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నరసింహరావు తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ. జిల్లాలో నాయిబ్రాహ్మణుల సమస్యల పరిష్కారంకోసం ఆహర్నిషలు కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా ఇతర కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో జిల్లా మహసభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు అభినందించారు.

# శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో ప్రతినిత్యం అన్నదానం చేస్తున్నట్టు సమితి సభ్యులు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా శనివారం అన్నదానం కార్యక్రమాన్ని ఖమ్మం గ్రానైట్ అధినేత్త తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి నిర్మల కుమారి ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానానికి సహకరించాలనుకునే దాతలు తమ సేవాసమితికి తెలియజేసినట్లయితే వారి పేరు మీద భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కో డాలి విజయలక్ష్మి దేవి, అధ్యక్షులు బొబ్బ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి, ఉపాధ్యక్షులు ఇమ్మిడి ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కార్యదర్శి ఎల్ వి నారాయణరెడ్డి,సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలా కృష్ణ, మాజీ ఈవో ఏ విష్ణుమూర్తి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న మాదాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు రోజూ కిలోమీటర్ల దూరం ప్రయాణించి వస్తున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎలిమినేడు గ్రామానికి చెందిన పలువురు నాయకులు స్థానిక ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజేష్‌కు గ్రామస్తుల తరపున వినతిపత్రం అందజేసారు. ఎలిమినేడులో చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం మాదాపూర్ వరకు బస్సును నడపాలని కోరారు. ఈ వినతిపత్రాన్ని స్వీకరించిన రాజేష్ విద్యార్థుల భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథంతో స్పందించారు. "విద్యార్థులు సురక్షితంగా, సమయానికి పాఠశాలకు చేరుకోవాలన్నది మా బాధ్యతని అన్నారు. ఈ సందర్భంగా బజారు భిక్షపతి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు చదువుకు రవాణా సమస్య కావద్దనేది మా ఉద్దేశం. అందుకే అధికారులను కలిసి సమస్య తీవ్రతను తెలియజేశాం అని అధికారులు సానుకూలంగా స్పందించారు అన్నారు. ఇలా చేస్తే.. గ్రామీణ విద్యా వికాసంలో ఆర్టీసీ బాధ్యతాయుత పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకుడు బజారు బిక్షపతి, విద్యార్థి సంఘం నాయకులు గట్టు విజయందర్, పీహెచ్డీ స్కాలర్ పొగాకు అరవింద్, అలంపల్లి చంద్రశేఖర్ తదితరులు డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలుగు మాతృశ్రీ సేవా అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక



**సంచలనాత్మక కథనాలకు కేరాఫ్.**

**వెల్లువెత్తుతున్న అభినందనలు.**

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ జాతీయ కవి సమ్మేళనం తెలుగు మాతృశ్రీ సేవా అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ, సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల అక్టోబర్ 26 ఆదివారం రోజున ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయం బస్ డిపో రోడ్డులో జరిగే జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు.వి.రత్నం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆయనకు ప్రధానం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో జాతీయ కవి సమ్మేళనం నిర్వహించబడును. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను ఆయన అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం ఆయన లక్షణం.. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఆయన ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

# "ఆహా నా పెళ్లంట" సీన్‌లా ఓటర్లను కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నం

**కంటోన్మెంట్ బీఆర్ఎస్ నేతల ఎద్దేవా**

**జూబ్లీహిల్స్‌లో కంటోన్మెంట్ రిపీట్ అవుతుందంటూ కాంగ్రెస్ మాయాజాలం**

**హామీలు, మాటలు కానీ ఒక్క పట్టా కూడా లేదు!**

**రేవంత్, మంత్రులపై బీఆర్ఎస్ నేతల ఫైర్**





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు."ఆహా నా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాసరావు కోడిని కట్టేసి తినమని ఊరించినట్టుగా కాంగ్రెస్ నేతలు జూబ్లీహిల్స్ ఓటర్లను మోసం చేయాలని చూస్తున్నారు" అని కంటోన్మెంట్ బీఆర్ఎస్ నేతలు గజ్జెల నాగేశ్, మన్నె క్రిశాంక్ తీవ్రంగా ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ భవన్ లో కోడి బాడీతో ప్రతీకాత్మకంగా ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కంటోన్మెంట్‌లో ప్రజలకు ఇచ్చిన తప్పుడు హామీలు, మోసపూరిత వాగ్దానాలను ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో పునరావృతం చేయాలనుకుంటున్నారాని అన్నారు. రక్షణ శాఖ భూములను రెగ్యులరైజ్ చేస్తామని, 6 వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు, మంత్రి పొన్నం ప్రభాకర్ వెయ్యి కోట్లు తెస్తానన్నా ఒక్క రూపాయి రాలేదు, బండి సంజయ్ 700 కోట్లు తెస్తానన్నా ఫలితం సున్నా అని తెలిపారు. మల్కాజిగిరి లోక్‌సభలో గెలిచిన రేవంత్ రెడ్డి అక్కడ ఏం సాధించారు? కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు బెంజ్ కారు వచ్చింది కానీ ప్రజలకు ఒక్క ఇల్లు, ఒక్క పట్టా రాలేదు, దండుపాళ్యం బ్యాచ్ మొత్తం కంటోన్మెంట్ మీద పడ్డదని మండిపడ్డారు. అనంతరం కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ నివేదిత మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు, రైతులు, యువతను మోసం చేసిన కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మరాఠీ కృష్ణమూర్తిని సన్మానించిన రామకోటి సంస్థ

**టీజేయూ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నివడం అభినందనీయం**

**జర్నలిస్టుల సేవలు సమాజానికి ఆదర్శం అవసరం**

**భక్తి, సేవా భావంతో జర్నలిజం సాగాలి**

**సత్యం అంకితభావమే నిజమైన భక్తి**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**అక్షర విజేత గజ్వేల్ :** శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయూ) జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మరాఠీ కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుసందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేమనీ వారు సమాజసేవకులు సత్యసంధులు. ప్రజల సమస్యలు సామాజిక అన్యాయాలు ప్రభుత్వ వైఫల్యాలు వెలుగులోకి తెచ్చి సమాజాన్ని మేల్కొల్పే బాధ్యత జర్నలిస్టులదన్నారు. ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చూపించేది జర్నలిస్టులే అన్నారు. దేశంలో భక్తి ధర్మం వెల్లు వెళ్ళేలా ప్రతి జర్నలిస్టు కూడా భక్తి మార్గంలో నడవాలి. భక్తి అంటే కేవలం పూజలు కాదు, భగవంతుని నమ్మకం, సత్యానికి అంకితభావం. భక్తితో నిండిన మనసు కలిగినవారికి మానసిక ధైర్యం వస్తుందన్నారు. ధైర్యంతోనే వ్యక్తి, సమాజం, దేశం ఎదుగుతుంది. భక్తి మార్గంలో నడిచే జర్నలిస్టులు ప్రజలకు నిజమైన మార్గదర్శకులు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా టీజేయూ జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి గౌరవం, భద్రత కోసం టీజేయూ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మాట్లాడుతూ సమాజానికి వెలుగునిచ్చే జర్నలిస్టులు భక్తి, సేవా భావంతో నడిస్తే సమాజం సన్మార్గంలో సాగుతుందన్నారు. జర్నలిజం అంటే కేవలం వార్తల సేకరణ కాదు, అది సేవా ధర్మం. భక్తి, నిజాయితీ, ధైర్యం ఎ ఈ మూడు విలువలతో పని చేస్తే ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది" అన్నారు. టీజేయూ జర్నలిస్టుల అండగా మాత్రమే కాదు, బహుజన హక్కుల పరిరక్షణలో కూడా పటిష్ఠంగా నిలుస్తుంది. ధార్మిక, సామాజిక, ప్రజా అంశాల్లో సమన్వయం అవసరం ఉంది. ఆ దిశగా భక్త సమాజం చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గుడాల శేఖర్ గుప్తా,ప్రధాన కార్యదర్శి ఎల్లంరాజు బైరి ప్రభాకర్, రుద్రారం శ్రీకాంత్, భానుగౌడ్, తలకొక్కుల కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో నా ఓటమి ఓ కుట్రనా? కాదా?









**జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా**

**20 ఏళ్లుగా కేసీఆర్, టీఆర్ఎస్, బీఆర్ఎస్ కోసం పనిచేశా**

**ఇంటి గుట్టు బయట పెట్టి... కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో ఎంపీగా తన ఓటమికి కుట్ర ఉందా లేదా అన్నది బీఆర్ ఎస్ కార్యకర్తలు ఆలోచించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. 20 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమం మొదలుకుని బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి రాష్ట్రం అభివృద్ధి కోసం పని చేశానని కవిత అన్నారు. తాను వ్యక్తిగతంగా తండ్రికి రాసిన లేఖను బహిర్గతం చేసి కుట్ర చేసి నన్ను బయటకు పంపించారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ జిల్లా ఆడబిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చానని కవిత అన్నారు. కల్వకుంట్ల కవిత చేపట్టిన జనంబాట కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజలు తరలి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఇందల్వాయి టోల్ గేట్ నుంచి శనివారం జిల్లా కేంద్రంలోని కవిత క్యాంప్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ కవిత మాట్లాడుతూ 5 నెలలుగా జరుగుతున్న రాజకీయ పరిణామాల కారణంగా నిజామాబాద్ రాలేకపోయానని, ఇన్ని రోజుల తర్వాత ఇక్కడికి రావటం సంతోషంగా ఉందని నేను నిజామాబాద్ కోడలిని ఇది నా గడ్డ ఎప్పటికైనా ఈ గడ్డలోనే కలిసిపోతానని గద్గద స్వరంతో అన్నారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ ఉన్న సరే నా మనసు ఈ గడ్డపైకి కొట్టుకుంటుందని, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు హెగ్డేవార్ ఈ జిల్లాలోని కందకూరులో పుట్టారు. ఇంకో పక్క మనాల అడవుల్లో ఎన్ కౌంటర్లు జరిగినటువంటి చరిత్ర ఉందని, ఆర్ఎస్ యూ, నుంచి ఆర్ఎస్ఎస్ వరకు అందరికీ మద్దతు ఇచ్చిన చరిత్ర మన జిల్లాదేనన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి మొట్టమొదటి సారి నిజామాబాద్ జెడ్పీ ఛైర్మన్ గెలిచారని అప్పటి నుంచే ఉద్యమం ఊపందుకుందని, అన్ని భావజాలలకు మద్దతునిస్తూ ముందున్నటువంటి జిల్లా మనదని మీ బిడ్డను కాబట్టి నన్ను ఇక్కడి నుంచి పార్లమెంట్ కు పంపించారని గుర్తు చేశారు. మీ మర్యాద, గౌరవం కాపాడే విధంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీని కూడా దీవించి అన్ని సీట్లు గెలిపించారని, నేను 27 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు ఉద్యమంలోకి వచ్చానని గత 20 ఏళ్లుగా తెలంగాణ కోసం, కేసీఆర్ కోసం, టీఆర్ఎస్, బీఆర్ఎస్ కోసం పనిచేశానన్నారు. మీ కోడలిగా, బిడ్డగా నాకు ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురుచూశానని, నేను బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేనని, కానీ నన్ను కుట్ర చేసి బయటకు పంపించారన్నారు. నిజామాబాద్ లో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలని కోరుతున్నా. నిజామాబాద్ లో నా ఓటమి కుట్రనా కాదా ఆలోచించాలని అడుగుతున్నానన్నారు. ఇక్కడ ఏం కుట్ర జరిగిందో చిన్న పిల్లలను అడిగిన సరే చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా సరే నాన్న గారు బీఆర్ఎస్ మీద ప్రేమతో భరించానని, కానీ ఇంటి గుట్టు బయటపెట్టి నన్ను ఇబ్బంది పెట్టారని, నన్ను పార్టీ నుంచి పంపించారని ఈ సమయంలో మీ ఆశీర్వాదం కావాలని మీ ముందుకు వచ్చా, తొలి అడుగు మన గడ్డ మీది నుంచే అని వచ్చానన్నారు. మన అక్కా చెల్లెలు ప్రతి విషయంలో కష్టపడుతాం. కానీ ఒక్క ప్రభుత్వం కూడా మనకు ఏమీ చేయదని, ఈ ప్రభుత్వం రూ. 2500 పెన్షన్ ఇస్తలేదు, పెన్షన్ కోసం ప్రభుత్వం పై పిడికిలి బిగించి కొట్లాడాలె. ప్రభుత్వం మహిళలు, నిరుద్యోగులను చిన్నచూపు చూస్తోందన్నారు. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం కానీ అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదని ఆనాటి ఉద్యమకారులకు, ఈనాటి ఉద్యమకారులకు కూడా అన్యాయం జరిగిందన్నారు. ప్రతి అమర వీరుల కుటుంబానికి కోటి రూపాయలు వచ్చే వరకు ఉద్యమం చేస్తామన్నారు. ప్రతి ఉద్యమకారునికి ఐడెంటిటీ కార్డు రావాలె, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారికి వచ్చిన విధంగా పెన్షన్ రావాలి, ఇంకా అనేక అంశాలు, విషయాలు ఉన్నాయని వాటిపై పోరాటం చేయాల్సి ఉందన్నారు. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడుతానని, ప్రతి ఒక్కరినీ భాగస్వామిగా చేస్తానని, ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో వచ్చి నాకు ఆశీర్వాదం ఇచ్చిన మీరు ముందు ముందు కూడా నాకు అండగా ఉండాలని కోరారు. పేద వారికి ఇళ్లు, వైద్యం, విద్య అందాల్సిన అవసరం ఉందన్నారు. నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పరిస్థితి దయనీయంగా మారిందని, ఇక గురుకులాల్లో ఆత్మహత్యలు, ఎలుకలు విద్యార్థులను కొరకటం, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుపడాలని, కనీసం వారికి భద్రత, తిండి సరిగా పెట్టలేకపోతున్నారని అన్నారు.. ఈ జిల్లాకే చెందిన పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ దీనిపై ఒక్క మాట మాట్లాడటం లేదని, సరైన విద్య, ఉద్యోగాలు, వైద్యం అందించలేకపోతున్నారన్నారు. బంగారు లేడినో, ఆకాశం లో పక్షినే మనం అడగటం లేదని మనకు మంచి తిండి కావాలని అడుగుతున్నామన్నారు. బీఆర్ఎస్ నన్ను కుట్ర చేసి పంపించటంతో నా దారి నేను వెతుకుతున్నానని, ఇన్నాళ్లు కేసీఆర్ నీడలో ఉన్నా, ఇప్పుడు ఆ నీడలోంచి నన్ను బయట పడేశారు అందుకే మీరు ఆశీర్వదిస్తారని మీ కోసం వచ్చా. మీరు అండగా ఉంటారని నమ్ముతున్నా" అని అన్నారు.

# మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

## నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు, కమిటీ ప్రతినిధులు పాల్గొని, జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పెను సవాలుగా మారిందని అన్నారు. యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ యంత్రాంగాల బాధ్యత అని భావించకుండా సమాజంలోని వివిధ వర్గాల వారందరూ మాదకద్రవ్యాల నిరోధానికి తమవంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వాటితో ముడిపడిన కార్యకలాపాలను గమనిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు కాల్ చేసి కూడా సమాచారం తెలుపవచ్చని సూచించారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రహారీ క్లబ్ లను ఏర్పాటు చేయడమే కాకుండా, అవి సమర్థవంతంగా పని చేసేలా చూడాలన్నారు. గర్భిణీలు కల్తీ కల్లు సేవించకుండా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సామూహిక ప్రతిజ్ఞ కోసం రూపొందించిన క్యూ.ఆర్ కోడ్ ను లాంచ్ చేసారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో బాగంగా మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా మాస్ ప్రతిజ్ఞ ఆన్లైన్ లో చేయడానికి https://nmba.dosje.gov.in/content/take-a-pledge?typeRe-pledge లింక్ లేదా Q R కోడ్ ద్వారా స్కాన్ చేసి వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్ పొందాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మన ప్రాచీన "హిందూసనాతన ధర్మం,సంస్కృతిని" కాపాడుకోవాలి జగిత్యాల శాసనసభ్యులు డా: ఎం.సంజయ్ కుమార్







**అక్షరవిజేత,రాయికల్:** మన సంస్కృతి,సాంప్రదాయాలు హిందూసనాతన ధర్మాన్ని పాటిస్తూ రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులమైన మన అందరిపైన ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామ శ్రీ రాజరాజేశ్వరస్వామి నాగాలయం నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ కు శ్రీ రాజరాజేశ్వరస్వామి నాగాలయం ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వరశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వరస్వామి నాగాలయము నూతన పాలక మండలి చైర్మన్ దానవేనిరాములుయాదవ్, సభ్యులు సత్యనారాయణరావు, పల్లపువెంకట్, దశమంతం లచ్చన్న, ముక్కెరలక్ష్మి,పోతవేణి సత్యనారాయణ లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శాలువాలతో సత్కరించి అభినందించారు. శాసనసభ్యులు డా:ఎం.సంజయ్ కుమార్ సమక్షంలోఆలయ ఈ.వో. ఎం. విక్రమ్ గౌడ్ నూతన పాలక మండలి తో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆలయ పాలకమండలిని రాజకీయాలకు అతీతంగా సభ్యుల నియమాకం చేయడం జరిగిందని, మన సంస్కృతి సాంప్రదాయాల ధర్మం మనమే రక్షించుకోవాలన్నారు. ఆలయాలకు అన్ని ప్రభుత్వమే చేయాలని లేదు భక్తుల సహకారం దాతల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని నూతన ఆలయ ట్రస్ట్ సభ్యులకుసూచించారు. ఆలయ కళ్యాణమంటపానికి 10 లక్షల రూ:లు నిధులు మంజూరు చేయడం జరిగిందని దాదాపు ఆ నిర్మాణం పూర్తి కావచ్చిందని, రాయికల్ మండలం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున రాయికల్ ఎస్సై సుధీర్ రావు రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు,ఫ్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,నాయకులు కొండూరు రవీందర్రావు,గన్నేరాజిరెడ్డి, బెజ్జంకి మోహన్, చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్లు రాజేశం, అంజయ్య,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "ఆహా నా పెళ్లంట" సీన్‌లా ఓటర్లను కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నం







## కంటోన్మెంట్ బీఆర్ఎస్ నేతల ఎద్దేవా

## జూబ్లీహిల్స్‌లో కంటోన్మెంట్ రిపీట్ అవుతుందంటూ కాంగ్రెస్ మాయాజాలం

## హామీలు, మాటలు కానీ ఒక్క పట్టా కూడా లేదు!

## రేవంత్, మంత్రులపై బీఆర్ఎస్ నేతల ఫైర్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు."ఆహా నా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాసరావు కోడిని కట్టేసి తినమని ఊరించినట్టుగా కాంగ్రెస్ నేతలు జూబ్లీహిల్స్ ఓటర్లను మోసం చేయాలని చూస్తున్నారు" అని కంటోన్మెంట్ బీఆర్ఎస్ నేతలు గజ్జెల నాగేశ్, మన్నె క్రిశాంక్ తీవ్రంగా ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ భవన్ లో కోడి బాడీతో ప్రతీకాత్మకంగా ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కంటోన్మెంట్‌లో ప్రజలకు ఇచ్చిన తప్పుడు హామీలు, మోసపూరిత వాగ్దానాలను ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో పునరావృతం చేయాలనుకుంటున్నారని అన్నారు. రక్షణ శాఖ భూములను రెగ్యులరైజ్ చేస్తామని, 6 వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు, మంత్రి పొన్నం ప్రభాకర్ వెయ్యి కోట్లు తెస్తానన్నా ఒక్క రూపాయి రాలేదు, బండి సంజయ్ 700 కోట్లు తెస్తానన్నా ఫలితం సున్నా అని తెలిపారు. మల్కాజిగిరి లోక్‌సభలో గెలిచిన రేవంత్ రెడ్డి అక్కడ ఏం సాధించారు? కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు బెంజ్ కారు వచ్చింది కానీ ప్రజలకు ఒక్క ఇల్లు, ఒక్క పట్టా రాలేదు, దండుపాళ్యం బ్యాచ్ మొత్తం కంటోన్మెంట్ మీద పడ్డదని మండిపడ్డారు. అనంతరం కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ నివేదిత మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు, రైతులు, యువతను మోసం చేసిన కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, జిహెచ్ఎంసి 150 డివిజన్ కో ఆప్షన్ మెంబర్ నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానాలు

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం

## మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని న్యాయమూర్తి తీర్పు.



**అక్షర విజేత ఖమ్మం :** ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిన ఏడుగురికి శనివారం 4వ అడిషనల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ ( స్పెషల్ మొబైల్ కోర్ట్ ) కోర్టు జడ్జి బక్కెర నాగలక్ష్మి ముందు హాజరుపరిచినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. న్యాయమూర్తి ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానా విధించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులకు సహాయంగా నగరంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ కమ్యూనిటీ సేవ చేయాలని తీర్పు వెల్లడించారు.

# తెలంగాణ జాగృతి రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ కొత్త ఉపాధ్యక్షుడిగా సిహెచ్ లవకుమార్ నియామకం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** తెలంగాణ జాగృతి రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులుగా కుత్బుల్లాపూర్‌కు చెందిన సిహెచ్. లవకుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నగరంలోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవితని మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ "సంస్థ అభివృద్ధి కోసం యువత ముఖ్యపాత్ర పోషించాలి. రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు లవకుమార్ వంటి యువ నాయకులు ముందుకు రావాలి" అని అన్నారు.అనంతరం లవకుమార్ మాతాడుతూ "జాగృతి అధ్యక్షురాలు కవిత మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తాను" అని అన్నారు.

# శ్రీశైల మల్లికార్జున శతకము



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సీసము (77) బలముగల్గిన నాడు బంధు సమూహము ప్రాణ హితుల వోలె పంచనుండు ధనము చెంతయునున్న దారాసుత చయమ్ము పాదమ్ము లొత్తుచు బాధ దీర్చు మనముమంచిగనున్న మనచుట్టు తిరుగుచు మాటదాటగ బోరు మరువబోకు తనువుపట్టును వీడ తనవారె అరి మూక యెపుడు పోవుననుచు నెదురు చూచు తేట గీతి మాయ బొమ్మని మరిచితి మనసు నందు ఆటలాడించ బోకయ్య ఆదిదేవ శరణుశరణయ్య! కాపాడు శంకరయ్య! ధరణి శ్రీశైలమల్లయ్య! దండమయ్య! బండి మల్లికార్జున్ వికారాబాద్

# పిన్నక రాధాకృష్ణ కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



**అక్షర విజేత, పాపన్నపేట :** మండలం సీనియర్ రైతు నాయకుడు లక్ష్మీనగర్ పిన్నక రాధాకృష్ణ చిత్రపటానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. లక్ష్మీనగర్ ప్రగతి ఫంక్షన్ హాల్ లో శనివారం పిన్నక రాధాకృష్ణ దినకర్మ కార్యక్రమాలను నిర్వహించారు.శశిధర్ రెడ్డి వెంట గ్రామ మాజీ ఆదర్శ రైతు టిటో, కొత్తపల్లి సొసైటీ మాజీ డైరెక్టర్ పిన్నక వెంకటేశ్వర్లు, లక్ష్మీనగర్ గ్రామానికి సంబంధించిన మాజీ ఉపసర్పంచ్ నాని, పిన్నక గురు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# 'జి ప్లస్ వన్' ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతి పై కృతజ్ఞతగా ప్రెస్ మీట్





**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పత్రికా సమావేశంలో నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి రాష్ట్ర ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ వడ్డేబోయిన నరసింహారావులు మాట్లాడుతూ. ఇటీవల కాలంలో ఖమ్మం నగరంలోని ఇందిరమ్మ ఇళ్ల విషయంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడుకు కొన్ని సమస్యలను వివరించడం జరిగింది ప్రధాన సమస్య రాష్ట్ర ప్రభుత్వం 400 చ,, మీ,, ల పైన 600 చ,, మీ,, ల లోపల ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం మనందరికీ తెలిసిందే అట్టి విషయమై ఖమ్మం నగరంలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ నిబంధన అడ్డురావడంతో కొంతమంది నిరుపేదలు స్థలం సరిపోని నిరుపేదలు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవడానికి సమస్యగా మారింది అట్టు సమస్యని తుమ్మల యుగంధర్ తో చెప్పడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి కు తెలియపరచి ఖమ్మం నగరంలో జి ప్లస్ వన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పొరేటర్లుమలీదువేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్ రాపర్తి శరత్, గజ్జల లక్ష్మీ వెంకన్న లు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇటీవల విధి నిర్వహణలో వీర మరణం పొందిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని శనివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఆ కుటుంబానికి రావాల్సిన ఉద్యోగ విషయమై కలెక్టర్, సీపీతో మాట్లాడారు. అనంతరం ఆ కుటుంబానికి మెరుగైన వైద్యం అందేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు సూపరిడెంట్ తో మాట్లాడారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడులు చేస్తూ పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఆయనతో పాటు నుడా చైర్మన్ కేశ వేణు, నగేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బోరబండ డివిజన్‌లో బీసీ సంఘాల నేతల సమావేశం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా బోరబండ డివిజన్‌లోని బీసీ సంఘాల నాయకులతో శనివారం ప్రిపరేటరీ సమావేశం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని, ఉప ఎన్నికల ప్రచార వ్యూహాలు, బీసీ ఓటర్ల మద్దతు బలోపేతంపై చర్చించారు. ఈ సమావేశంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, అరుణతార, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, చీర శ్రీకాంత్, ఏనుగుల తిరుపతి, సుధ, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు

## బస్సు దుర్ఘటనలో సజీవదహనమైన సంధ్యారాణి-చందన ల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**అక్షరవిజేత,పాపన్నపేట**కర్నూలు జిల్లా బస్సు దుర్ఘటన ప్రమాదంలో అకాల మరణం చెందిన మెదక్ మండలం శివ్వాయపల్లి గ్రామానికి చెందిన మంగ సంధ్యారాణి- మంగ చందన కుటుంబాన్ని శనివారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పరామర్శించారు. జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ లకు మైనంపల్లి రోహిత్ ఫోన్ చేసి త్వరితగతిన పార్థివ దేహాలను అప్పగించేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. రోహిత్ వెంట కాంగ్రెస్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి,పేరూర్ శంకర్ తదితర నాయకులు ఉన్నారు.

## అటవీ సంపదను సంరక్షించి భావి తరాలకు అందించాలి! సివిల్ జడ్జి రాధిక





**అక్షరవిజేత మామడ :** నిర్మల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక శనివారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అడవులతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అడవులు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆశ్రయం, ఆహారానికి మూలాధారాలు లభిస్తాయన్నారు. వీటిని రక్షించే బాధ్యత అందరిపై ఉందని, అటవీ సంపద భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అడవులలోని వన్యప్రాణులకు హాని తల పెడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.నల్దుర్తి గ్రామ సమీపంలోని తురకం చెరువు ఎకో టూరిజం స్థలాన్ని సందర్శించి వివిధ రకాల పక్షులను బైనాక్యులర్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నాగిని భాను, ఎస్ఆర్వో శ్రీనివాసరావు, రామకృష్ణారావు, డిఆర్ఓ నజీర్ ఖాన్, ఎఫ్ఎస్ ఓ శ్రీనివాస్, అన్నపూర్ణ, జాఫర్, న్యాయవాదులు, ఎఫ్ బి ఓ లు పాల్గొన్నారు

## పేదింటి ఆడబిడ్డకు బీరువాను అందించిన రామ్మోహన్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన సోమొల్ల లలిత కూతురు అనూష వివాహానికి తమ వంతు సహాయంగా నారన్నగారి రామ్మోహన్ రెడ్డి గ్రామస్తుల చేతుల మీదుగా నూతన నవవధువుకు బీరువాను అందజేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం నూతన వధువును నూతన దాంపత్య జీవితంలో పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి తాజా మాజీ ఉప సర్పంచ్ కనకయ్య గ్రామ బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు చింతకాయల స్వామి శ్రీశైలం యాదవ్, పాండరి, కుంట సత్యం, నరేష్ రెడ్డి, గీసు మల్లేశం, ఎడమ కరుణాకర్, శ్రీధర్, గణేష్ అజిత్ భాషా నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాదికారి జాదవ్ గణేష్ కుమార్



**అక్షర విజేత అదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ లోని, ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి జాదవ్ గణేష్ కుమార్, ఆకస్మిక తనిఖీ చేసారు. తరగతి గదులను, సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని, మంచి ఫలితాలను సాధించాలని పేర్కొన్నారు. అధ్యాపకుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ విద్య సంవత్సరం కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, మరియు వెనుకబడిన విద్యార్థుల పట్ల, ప్రత్యేక శ్రద్ధ వహించాలని,కళాశాల అభివృద్ధి కి పాటుపడాలని తెలియజేశారు. అంతేకాకుండా సైన్స్ విద్యార్థులకు ప్రాక్టీకల్స్ సకాలంలో చేయించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ సునీల్, డి.ఐ.ఇ.ఓ ఆఫీస్ సూపర్ఇండెంట్ మోహసీన్, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలి

### సమస్యల వలయంలో వసతి గృహాలు

### ఈటల జనసేన యువ నాయకులు గాజుల అవినాష్





**అక్షర విజేత,కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా, తెలంగాణ మోడల్ స్కూల్, ఎం జె పి బాలికల వసతి గృహాలను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, ఈటల జనసేన నాయకులు గాజుల అవినాష్, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. నాన్ టీచింగ్ స్టాఫ్ తక్కువ సంఖ్యలో ఉన్నారని వారి సంఖ్యను పెంచేలా చూడాలని,ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని విద్యార్థులు కోరినట్లు తెలిపారు. పడుకోవడానికి సరిపడ దార్మెంటరీ లేక విద్యార్థులు తెచ్చుకున్న దుప్పట్లు వేసుకుని పడుకుంటున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో కొన్ని నెలల నుండి బాత్ రూం లు నీటి వసతి సరిగా లేక పూర్తిగా వాడకంలో లేకుండా పోయాయని అన్నారు. పాఠశాల ముందు బయట వ్యక్తులు ద్విచక్ర వాహనాలతో హారన్ లు ఇస్తూ భయాందోళనకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని దాన్ని అరికట్టాలని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు ఎవరు కూడా మానసిక ఒత్తిడికి గురికావొద్దని పరీక్షలలో పాస్ , ఫెయిల్ అనేది జీవితాన్ని నిర్దేశించేది కాదని మనలో ఉన్న నైపుణ్యమే మనల్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయని ఆత్మహత్య అనే విషయమే విద్యార్థుల మనుసులో రావద్దని మీకు అండగా మేము ఉంటామని మనోధైర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో గుండె బాబు ను కలిసి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను వివరించడం జరిగిందన్నారు. స్పందించిన ఎంపీడీవో గుండె బాబు త్వరలోనే వసతి గృహాలలో బస చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్ల రాజేష్,పిల్లి వినయ్, కొలుగూరి హవిష్, శనిగరపు దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో 'జన వికాస'ది ప్రత్యేక స్థానం

### వృద్ధుల పట్ల ప్రేమతో మెలగడం ప్రతి ఒక్కరి బాధ్యత

### కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి

### అనాథ వృద్ధులకు 25 కేజీల బియ్యం,నిత్యావసర సరుకుల పంపిణీ




**అక్షర విజేత మరిపెడ :** సామాజిక సేవలో జన వికాసది ప్రత్యేకమైన స్థానమని, అనేక సేవలు చేస్తూ అందరి మెప్పు పొందిన ఘనత జన వికాసదని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి అన్నారు.శనివారం మరిపెడ మండల కేంద్రంలోని బాల వికాస సంస్థ కార్యాలయంలో మరిపెడ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ రాంలాల్,సూర్య ఏజెన్సీస్ యాజమాని ఉప్పల కృష్ణమూర్తి మహాలక్ష్మి, ఉప్పల సత్యం కృష్ణవేణి,ఉప్పల నాగేశ్వరరావు మధులత,కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొండం దశరథం, రాయల రవి ఉష లు ముఖ్య అతిథులుగా హాజరై సుమారు 38 మంది అనాథ వృద్ధులకు,ఇద్దరు వికలాంగులకు 25 కేజీల సన్న బియ్యం, నిత్యావసర, సరుకులు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం జన వికాస సంస్థ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.ప్రజలకు జన వికాస సంస్థ చేస్తున్న సేవలు ఆదర్శనీయన్నారు. కన్న తల్లిదండ్రులను బిడ్డలు వదిలేస్తున్న నేటి రోజుల్లో నిరాధారణకు గురైనవారిని అక్కున చేర్చుకొని సేవ చేస్తున్న జన వికాస సంస్థకు వారంతా రుణపడి ఉండాలన్నారు. పది మందికి సేవ చేసే భాగ్యం ఈ సంస్థ అనేక మందికి కల్పిస్తుందన్నారు. జన వికాస సంస్థ తన సేవలను మరింత విస్తృతం చేయాలని దీని ద్వారా ఎంతో మందికి లబ్ది చేకూరుతుందన్నారు. సంస్థ చేస్తున్న సేవలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వృద్ధుల పట్ల ప్రేమ, బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం బాల వికాస తొర్రూరు సెంటర్ మేనేజర్ రామ మరిపెడ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూసంవత్సరానికి ఒకసారి అందరిని ఒకచోటకు చేర్చి వారి సాదక బాధలు అర్థం చేసుకొని వారికి కావలసిన వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మనం ఎలాంటి వారికి సహాయం చేయడం ఆనందనీయమని, ఇస్తూ ఉంటే వస్తూఉంటాయని బాలమ్మ చెప్పిన బాటలో మనమందరం నడుద్దామని అన్నారు.దీనికి దాతల సహకారంతో స్వచ్ఛందంగా మా వాలంటీర్లు సేవ చేస్తున్నారని తెలిపారు. జన వికాస సేవలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, మండల సహ కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత, విలేజ్ లీడర్లు జి.నీల, సమ్మక్క, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పిల్లలకు పఠనా సామర్థ్యం ఉండాలి








### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు.

### ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్.



**అక్షర విజేత ఖమ్మం:-** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నామని, పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు. పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని ద్విచక్ర వాహన యువకుని మృతి





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వండర్లా వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో బైకును బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడైన యువకుడు అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండారి వినోద్ తండ్రి బి.సంపత్ వయసు 22 సంవత్సరలు ప్రైవేట్ ఉద్యోగి ఫోటోగ్రఫీ ప్రకాష్ నగర్, నర్సింగ్ రావు పల్లి (గ్రామం) ధర్మసాగర్ హన్మ కొండా (జిల్లా) వాసి తుక్కుగూడ నుండి సర్వీస్ రోడ్ పై వస్తుండగా వండర్లా వద్ద ఎదురుగా నిర్లక్ష్యంతో బస్సు నడుపుతున్న డ్రైవర్ వేగంగా వచ్చి ఢీకొనడంతో బైక్ పై వస్తున్న యువకుడికి తలకు ఇతర శరీరభాగాలకు గాయాలవ్వడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు.

## పొదిల రాజేష్ పుట్టినరోజు వేడుకలు







**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు.. మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు పొదిల రవికుమార్ తనయుడు యువ మున్నూరు కాపు నాయకుడు పొదిల రాజేష్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంకి వెళ్లి రాజేష్ తో కేకు కట్ చేపించి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసిన మున్నూరు కాపు రాష్ట్ర-జిల్లా నాయకత్వం.. రానున్న కాలంలో బిజినెస్ లో మరింతగా అభివృద్ధి చెంది నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆనందముగా జరుపుకోవాలని ఆశీస్సులు అందచేసారు.. ఈ పుట్టినరోజు వేడుకలలో మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి దేవేంద్ర, ఖమ్మం నగర కార్పొరేటర్లు రాపర్తి శరత్, చామకూరి వెంకన్న,జివివిఎల్ నరసింహారావు, సి హెచ్ విప్లవ్ కుమార్, పసుపులేటి వెంకట్, చౌడం నరసింహారావు, తిరుమల శెట్టి జయప్రకాశ్, కోనేటి నారాయణ, ఆర్ కె నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, వెంకట్ నాయుడు,రమేష్, గోకుల్,సలీమ్, నవీన్,సంపటం శ్రీను, సుంకరి కృష్ణ మరియు పొదిల రవికుమార్ గ్రామం ఖానాపురం నుండి వచ్చిన అభిమానులు.. రాజేష్ మిత్ర బృందం కూడా పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించాలి

గజ్వేల్ పట్టణంలో స్పెషల్ డ్రైవ్

రోడ్డు కిరువైపులా దుకాణదారులు బండ్లు పెట్ట వద్దు

నిబంధనలు పాటించని వ్యాపారస్తులపై కఠిన చర్యలు తప్పవు

గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా, హాస్పిటల్ చౌరస్తా, జాలిగామ ఎక్స్ రోడ్ చౌరస్తా, తదితర ప్రాంతాలలో వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులు, ఫుట్ పాత్ ఆక్రమించి రోడ్డుపై సామాను పెట్టి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం, ప్రజ్ఞాపూర్ రోడ్,తూప్రాన్ రోడ్, ఓల్డ్ గజ్వేల్ రోడ్డు,జాలిగామ ఎక్స్ రోడ్, తదితర ప్రాంతాలలో వ్యాపారస్తులు ఫుట్పాతులపై మరియు రోడ్ పైకి వచ్చి సామాన్లు, అడ్వర్టైజ్మెంట్ బోర్డ్స్ పెట్టి వాహనదారులకు నడుచుకుంటూ వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని శనివారం రోజు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ చేయడం జరిగిందన్నారు. వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.రోడ్లపై సామాను పెట్టడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు.రోడ్డుపై వెళ్లే ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలి, షాప్స్ యజమానులు రోడ్డుపైకి ముందుకు వచ్చి వ్యాపారాలు చేస్తున్నారని, దీని వల్ల వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుకిరువైపులా దుకాణదారులు బండ్లు పెట్టవద్దని సూచించారు. షాపు స్థలం వరకు మాత్రమే దుకాణాలు పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలని, పేర్కొన్నారు. నిబంధనలు పాటించని వ్యాపారస్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముంపు రైతులకు ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి



ముంపు బాధితుల సమావేశంలో కల్వకుంట్ల కవిత





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇటీవల నిజామాబాద్ జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ముంపు వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని, కనీసం సర్వే చేయలేదని నష్టం వివరాలు అంచనా వేయకపోవడం దారుణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం యంచ గ్రామస్థులను పంట నష్టంపై శనివారం రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు యూరియ సప్లయ్ చేయటం రాని ప్రభుత్వానికి నీళ్ల గురించి ఏం తెలుస్తుందని విమర్శించారు. గోదావరి పరివాహక ప్రాంతం నవీపేట మండలంలో గతంలో ఎన్నడు లేనంత నష్టం జరిగిందని, ఇది దేవుడు చేసింది కాదని ఈ సారి ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు చేసిన పాపమిదని ఆరోపించారు. పొలాల్లో పది రోజులు నీళ్లు నిలబడి ఉన్నాయని, అంతకుముందు మనం వరదలు వచ్చిన తట్టుకునే విధంగా సిద్ధంగా ఉండేవాళ్లమన్నారు. ఈ ప్రభుత్వానికి ఆ సోయి లేదని, యూరియ కూడా ఇవ్వటానికి సరైన ప్రణాళిక లేదన్నారు. యూరియ ఇవ్వటానికి కూడా రైతులను లైన్లలో నిలబెట్టారని, యూరియ గురించే తెలియని ప్రభుత్వానికి ఇక నీళ్ల గురించి ఏం తెలుస్తుంది? ఎస్సారెస్పీ నుంచి అవసరాన్ని బట్టి నీళ్లు వదిలితే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. కానీ ఈసారి అలాగే నిల్వ ఉంచారని మొత్తం గేట్లు ఎత్తకుండా సగమే ఎత్తారని, అంటే రైతులను మోసం చేయటంతోనే ఈ ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. వరంగల్ లో రైతు డిక్లరేషన్ పేరు చెప్పి ఏమీ చేయలేదని, రెండేళ్లు అనేకం భరించామని,రెండేళ్లలో ఒకేసారి బోనస్ ఇచ్చి ఉషారుతనం అంతా రైతుల దగ్గరనే ప్రదర్శిస్తున్నారన్నారు. రైతులు పంట సగం అమ్ముకున్న తర్వాత కాంటాలు పెడుతున్నారని, కొంత పంట మాత్రమే కొని కొందరికే బోనస్ ఇస్తున్నారని, మన కళ్లముందు జరుగుతున్న మోసాలనే నేను చెబుతున్నానన్నారు. మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు సహా ఖమ్మం మంత్రులు మా నిజామాబాద్ రైతులను ముంచారని, తుమ్మల మీరు తెలంగాణకు మంత్రి అని మరిచిపోవద్దని, అందరూ రైతుల గురించి ఆలోచించాలని, మా నవీపేట మండలంలోని 9 గ్రామాల్లో 5 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. కలెక్టర్ కు ఎమ్మార్వోలు తప్పుడు లెక్కలు రాశారని, మళ్లీ అధికారులను పంపించి నీతిగా నిజాయితీగా లెక్కలు రాయించాలని, కేసీఆర్ హయాంలో మనం అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్లను 9 వేల మందిని పెట్టుకున్నామన్నారు. వారంతా సరైన లెక్కలు రాసి కలెక్టర్ కు నివేదిక ఇవ్వాలని కోరుతున్నానన్నారు. పది రోజుల పాటు పంట మునగటంతో రైతులు పుట్టెడు శోకంలో ఉన్నారని, వారికి ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కలెక్టర్ నవీపేట్ మీరే వచ్చి విజిట్ చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు ఇవ్వాలని సీఎంను, వ్యవసాయ మంత్రిని డిమాండ్ చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతుల సమస్యపై దయచేసి శ్రద్ధ పెట్టాలని, మీరు చెబితే తప్పకుండా కలెక్టర్ వింటారని, బోధన్ రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. మక్క ఇప్పటికే వచ్చి ఉన్నదని, ఇంత వరకు పట్టించుకోవటం లేదని పసుపు పంటకు మద్దతు ధర ఇస్తామని చెప్పి పట్టించుకోవటం లేదన్నారు. సోయ రైతుల పంటను కూడా కొనుగోలు చేయలేదని, రైతులకు సంబంధించి ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని కోరుతున్నానన్నారు. మహిళలకు రూ. 2500, తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఆ ఊసే ఎత్తటం లేదన్నారు. రేవంత్ రెడ్డి నోటికి మొక్కాలని, ఆయన తులం బంగారం ఇస్తా అన్న తర్వాత రేట్లు భారీగా పెరుగుతున్నాయని, ధరలు ఆకాశానికి అంటకముందే తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీల పెన్షన్, వృద్ధాప్య పెన్షన్ ను 4 వేలు చేయాలని, ఈ కాంగ్రెస్ పార్టీ అబద్దాలను ఏమని చెప్పాలని, బతుకమ్మ చీరలు రెండు ఇస్తామన్నారని,కానీ తెలంగాణ తల్లి చేతుల నుంచే బతుకమ్మను తీసేశారన్నారు. గెలవటానికి బొంకిందు తప్ప రేవంత్ రెడ్డికి తెలంగాణ మీద, బతుకమ్మ మీద ప్రేమ లేదని విమర్శించారు. పిడికిలెత్తి పోరాటం చేస్తేనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ఇక్కడి రైతుల సమస్యను ఇంతటితో వదిలి పెట్టనని, సీఎం, వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. కలెక్టర్ కచ్చితంగా రైతుల వద్దకు రావాలని, రేపు నిజామాబాద్ లోనే ఉంటానని, అవసరమైతే రైతులతో కలిసి కలుస్తానన్నారు.

# పిన్నక రాధాకృష్ణ కు నివాళులు అర్పించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం సీనియర్ రైతు నాయకుడు లక్ష్మీనగర్ పిన్నక రాధాకృష్ణ చిత్రపటానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. లక్ష్మీనగర్ ప్రగతి ఫంక్షన్ హాల్ లో శనివారం పిన్నక రాధాకృష్ణ దినకర్మ కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే రోహిత్ హాజరై నివాళులు అర్పించారు. రోహిత్ వెంట కాంగ్రెస్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, ఎల్ మల్లప్ప,శ్రీనివాస్ చౌదరి,పార్శీ నర్సింలు,పంతులు భూమయ్య, షాహిద్ పాషా, ఆకుల శ్రీనివాస్, లింగంపేట నరేందర్ గౌడ్,ఇంద్రసేనారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. పాపన్నపేట మండలంలో ఇటీవల మరణించిన నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు.

# పోలీసులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ....





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా రెబ్బెన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఏఎస్పి చిత్తరంజన్ ఆదేశాల మేరకు శనివారం రెబ్బెన పోలీస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఎస్సై వెంకటకృష్ణ తోపాటు స్థానిక పోలీస్ సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థులు యువత ప్రజల తో కలిసి స్థానిక బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో అసాంఘిక శక్తుల చేతిలో అమరులైన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు శాంతిభద్రతలను కాపాడటంలో గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు పోలీస్ శాఖ రేయింబవళ్లు పనిచేస్తుందన్నారు ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు సామాజిక సేవలను పోలీస్ ముందుంటున్నారు అన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెత్తుల్ల) గ్రామంలో సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ సమా అలివేలు భర్త సమా గోపాల్ రెడ్డికి 60,000/- రూపాయలు ఎర్నగి మహేందర్ కు 16,000/- రూపాయలు ఇచ్చారు. ఈ సందర్భంగా కోడూరి రమేష్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి అనేది పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుంది అని అదే విధంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామ%శీ% అభివృద్ధి పథంలో నడుస్తుంది అని గ్రామంలో గ్రంధాలయం నిర్మాణ పనులు ముగింపు దశకు చేరిందని అంగని వాడి బిల్డింగ్ పనులు ప్రారంభించుకోవడం జరిగింది అని సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుంది అని గ్రామంలో అందరి రేషన్ కార్డులు వచ్చాయి. ఇంకా ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో బస్తీ దవాఖాన, స్కూల్ బిల్డింగ్, బ్యాంకు నిర్మిచుకుంటామని అదే విదంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 40 ఇండ్లు నిర్మాణంలో వున్నవి ఇంకా గ్రామానికి ఎమ్మెల్యే సహకారంతో గ్రామానికి ఇదిరమ్మ ఇండ్లు గ్రామ ప్రజలకు ఇప్పించుకుంటామని అమీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడూరి పందు కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు సత్తు శేషంక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీశైలం, పంబలి జంగయ్య, దాసు బోడ మహేందర్, పందు శ్రీనివాస్ రెడ్డి, గుజ్జా రామయ్య, యాదగిరి, విజయ్, సంజీవ, వెంకటేష్, సాయి, చింటూ, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, బుగ్గయ్య, శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్లో ఘనంగా మందుమూల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పట్టు వస్త్రాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన విట్టల్ నాయక్..




**అక్షర విజేత,ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ మున్సిపాలిటీ పరిధిలో మందుమూల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన హృదయ నేత, నిత్య కృషీవరులు, స్నేహశీలి, ఆరడుగుల ఆజానుబావులు- యువతకు స్ఫూర్తి, సమాజసేవకై అంకితభావంతో పనిచేస్తూ, అనుక్షణం ప్రజా క్షేమం కోరుతూ ప్రజా సేవకు పదవులక్కరలేదని అన్నా అని తలిస్తే చాలు ఆదుకునే ఆపన్న హస్తం, రేవంతన్న ప్రియనేస్తం- ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆశాకిరణం, మా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విటల్ నాయక్ పరమేశ్వరరెడ్డి స్వగృహమునందు జరిగిన జన్మదిన వేడుకలో పాల్గొనిపరమేశ్వరరెడ్డి ని పట్టు వస్త్రం తో శాత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో డివిజన్ 1మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్ ,తన్నీరు శ్రీహరి,సయ్యద్ ముర్తజా, ప్రదీప్, సతీష్ గౌడ్, సంతో, మనోజ్, అహ్మద్,షామద్ తాధితరులు పాల్గొన్నారు.

# గోరక్షక్ సోనుసింగ్ ను తుపాకితో కాల్చిన దుండగుడిని వెంటనే అరెస్టు చేయాలి

## రాయికల్ పట్టణ బి.జె.పి. శాఖ



**అక్షరవిజేత,రాయికల్ :** గోమాతలను (ఆవులు) కబేళా లకు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న గోరక్షకుడు సోనుసింగ్ ను తుపాకీతో కాల్చిన ఇబ్రహీం అనే దుండగుడిని వెంటనే అరెస్టు చేయాలని భారతీయ జనతా పార్టీ రాయికల్ శాఖ మండల తహసిల్దార్ నాగార్జునకు వినతి పత్రం సమర్పించారు. బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ ఇటీవలే భాగ్యనగర్(హైదరాబాద్) సమీపంలోని ఘట్కేసర్ దగ్గర అక్రమంగా గోవులను కబేలాలకు తరలిస్తున్న ఒక వర్గానికి చెందిన ఇబ్రహీం అనే వ్యక్తి నుండి గోవులను రక్షించడానికి అక్రమంగా తరలిస్తున్న ఆవుల లారీలను ఆపి గోవులను రక్షించే ప్రయత్నం చేసిన సోను సింగ్ అలియాస్ ప్రశాంత్ పై ఒక వర్గానికి చెందిన గుండాలు ఇబ్రహీం అక్రమంగా ఉంచుకున్న తుపాకితో ప్రశాంత్ పై కాల్పులు జరిపి గాయపరచడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో గోవధ నిషేధ చట్ట ప్రకారం అక్రమంగా గోవులను తరలించరాదని, గోవులను రక్షించే క్రమంలోగోరక్షకుల (కొందరు యువకుల) పై ఇలాంటి గుండాలు విచక్షణ రహితంగా అక్రమ తుపాకులతోకాల్చడం శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని, గోరక్షకులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వాలది, పోలీస్ యంత్రాంగం పైన ఉన్నదని, కరడు గట్టిన గుండాలను వెంటనే పట్టుకుని అరెస్టు చేసి వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి భూమేష్, సంజీవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు శ్రీకాంత్, సతీష్, కిషోర్ శంకర్,రమేష్,సుమన్,రవి లక్ష్మీకాంతం, హనుమాన్లు, భాజపా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో ప్రదోష కాలంలో ఆకాశదీపాన్ని దర్శించుకున్న భక్తులు



**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత అమ్మవారి ఆలయ సన్నిధిలో పవిత్ర కార్తీక మాసంలో భాగంగా శనివారం సాయంత్రం ప్రదోష కాలంలో ఆకాశ దీపాన్ని భక్తులు దర్శించుకున్నారు. వివిధ రకాల పూలతో ఆకాశదీపాన్ని వైభవంగా అలంకరించి వెలిగించారు. ఆలయ అర్చకులు ఆర్ శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళీధర్ శర్మ ల ఆధ్వర్యంలో వనదుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆకాశ దీపాన్ని వేదబ్రాహ్మణ పండితులు, అర్చకుల ప్రత్యేక పూజల మధ్య వెలిగించారు.భక్తులు ఆకాశదీప దివ్య దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల హాజరు శాతానికి కృషి ... రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయుడు రాజేంద్ర..



**అక్షరవిజేత మామడ:** విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరులో మండలం లోని సంతోష్ నగర్ ప్రాథమిక పాఠశాల కు రాష్ట్రస్థాయి అవార్డ్ దక్కింది... ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్యాగ రాజేంద్ర శనివారం హైదరాబాద్ లోని డా.మర్రి చెన్నారెడ్డి మానవనరుల కేంద్రంలో సమగ్ర శిక్ష ఏఎస్పిడి శ్రీమతి రాధారెడ్డి, వరంగల్ ఆర్జెడి కే సత్యనారాయణ రెడ్డి, నిర్మల్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. పాఠశాలలో ఉన్న అరవై ఐదు మంది విద్యార్థులకు గాను ప్రతిరోజు 98 నుంచి 100 శాతం పిల్లలు రావడం, ప్రధానోపాధ్యాయులు ద్యాగ రాజేంద్ర సైతం పాఠశాల విద్యార్థుల కంటే చాలా ముందుగానే వెళ్లడంతో ఈ గుర్తింపు వచ్చింది. జిల్లా నుండి ఈ అవార్డును అందుకున్న ఏకైక వ్యక్తిగా రాజేంద్ర నిలిచారు.. మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు అవార్డు స్వీకరించిన రాజేంద్ర కు అభినందనలు తెలియజేశారు.

# ప్రత్యేక సదరం క్యాంపుల నిర్వహణకు చర్యలు దీపక్ తివారీ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దివ్యాంగ పింఛన్ పొందుతున్న లబ్దిదారుల పింఛన్ పునరుద్ధరణ కోసం ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు శనివారం హైదరాబాద్ నుండి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు అంగవైకల్య నిర్ధారణ పరీక్షల కోసం ఈ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు

# నాగారం ధమ్మాయిగూడ రోడ్డు ప్రమాదాలకు అడ్డా

వాహనదారులు ప్రాణ భయంతో ప్రయాణం చేయాల్సిన పరిస్థితి..

అలాగే పాదాచారులు నడవలేని పరిస్థితి...






**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డు పరిస్థితి బిక్కు బిక్కు మంటూ ప్రజలు ప్రయాణం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి నాగారం మున్సిపాలిటీలోఅయ్యా మున్సిపల్ కమిషనర్ గారు అసలు ఉన్నారా లేరా రోజు ఈ రోడ్ల మీద నుండే ప్రయాణం చేస్తుంటారు కదా సార్ కనబడడం లేదా అని అడుగుతా ఉన్నాంసమస్యలకు పరిష్కారం ఉందా లేదాసమస్యకు పరిష్కారం ఉందా లేదా ప్రమాదాలు జరిగితేనే మేలు కొంటారా పన్నులు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ ప్రజల బాగోగుల మీద లేదా అని అడుగుతా వున్నాము మరొకసారి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం ప్రజల ప్రాణాలతో చెలగాటమాటకాదకండి తక్షణమే రోడ్లు మరమ్మతులు చేపించండి ప్రజల ప్రాణాలను కాపాడండిగంగ్ర కమలాకర్ పటేల్ ప్రధాన కార్యదర్శిజాయింట్ యాక్షన్ కమిటీనాగారం మున్సిపాలిటీ.

# ఏడుపాయల ఆలయ మరమ్మతులు సుందరీకరణకు రూ. 1.50 కోట్లు మంజూరు చేయాలి

ఎమ్మెల్యే రోహిత్ ప్రతిపాదనను అంగీకరించి మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని

మంత్రి కొండా సురేఖ ఆదేశం



Dr. MYNAMPALLY ROHITH
MLA
034-MEDAK CONSTITUENCY
MEDAK DIST., TELANGANA.

Cell: 93799 99999
93493 99999

Endt. No.: 2534 / 2025
Date: 24 / 10 / 2025
Minister for Forest, Environment & Endowment
Government of Telangana
T.S. Secretariat, Hyd.

Lr.No.531/MLA/Medak/2025 Dt:22/10/2025

To
Smt. Konda Surekha Garu,
Honorable Minister for Environment & Forests, Endowment,
Government of Telangana,
Dr. B R Ambedkhar Secretariat,
Hyderabad, Telangana.

PCCF, Hyderabad
Pl. consider the Proposal and Sanction.
KmR

Madam,

Sub :- Sri Edupayala Vana Durga Bhavani Ammavari Devasthanam, Papannapet Mandal, Medak- Request for sanction the funds to repair the temple due to floods from the Singur River. Reg.
&&&

I wish to bring to your kind notice that, the **Sri Edupayala Vana Durga Bhavani Ammavari Devasthanam**, Papannapet Mandal, Medak as a premier cultural and spiritual site. Known for its sacred significance, this revered temple draws thousands of devotees annually. This temple is currently growing day by day and a large number of devotees visit the temple not only from Telangana state but also from Maharashtra, Karnataka, Andhra Pradesh and other states, thousands of them visit the goddess every day and become the recipients of her grace.

In this regard, since Sri Edupayala Vana Durga Bhavani Ammavari Devasthanam is located in the Manjira river basin, due to the recent heavy rains, the water from the Singur reservoir has been flowing heavily since 14/08/2025, and the temple has been completely submerged in the water flow, causing a lot of damage. This flow has been flowing for about 55 days till today, with an unprecedented flow of about 1,30,000 cusecs of water.

Further, I submit that, the temple suffered heavy rains and floods, **causing a loss of approximately 150 Lakhs (Rupees One Crore fifty lakhs).** I am here with enclosing the estimation copy for your kind perusal.

Therefore, I humbly request that **this be considered an Environmental Disaster**, that such a loss be included in the District Environmental Disaster and that funds be provided to repair the damage.

I humbly seek your support and blessings for this endeavor, confident that your commitment to Telangana's cultural wealth will continue to inspire and uplift every corner of our state.
With regards,

Yours faithfully,

(Dr. MYNAMPALLY ROHITH)
MLA

Office: #1-12-30/4, MLA Camp office, Govt. Junior College for Boy's Road, Medak-502110.
Email : mlamedak34@gmail.com

**అక్షరవిజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయ మరమ్మతులు సుందరీకరణకు రూ.1.50 కోట్ల నిధులను విడుదలచేస్తూ మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రతిపాదనలు అందజేశారు.ఎమ్మెల్యే రోహిత్ విజ్ఞప్తిమేరకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని మంత్రి సురేఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు.

# వీధి కుక్కల దాడులను వెంటనే అరికట్టాలి



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలోని కుక్కల దాడులపై చర్యలు తీసుకోవాలనికోరుతు వివిధ ప్రజా సంఘల నాయకులు పురపాలక సంఘం అధికారులకు, రాయికల్ పశు సంవర్ధక శాఖ అధికారులకు పిర్యాదు చెయ్యడం జరిగింది. వీ ధి కుక్కలపునరుత్పత్తి నివారణకు జంతు జనన నియంత్రణ చట్టం 2001 ను అనుసరించి వీధి కుక్కల నివారణ కు చర్యలు చేపట్టాలని పట్టణంలో మీ రోడ్లపై వీధికుక్కల సంఖ్య రోజూ రోజుకి పెరిగిపోవడంతో పాటు ప్రజల పై కుక్కలు దాడులు చేస్తున్నాయని అనేక సార్లు వీటి దాడులలో చిన్నారులు సైతం బలవుతున్నారు. తరుచుగా పలు కాలనిలో వీధికుక్కలు దాడులతో బాధితులు పెరుగుతున్నారు.ఈ సమస్య పై పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన స్పందనలేక నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారు. జంతువువధ నిషేధం అన్నప్పుడు వాటి ద్వారా ఇబ్బందులు ఎదుర్కొకుంటూ ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నా, మనుషుల రక్షణ కు చట్టాలు ఆటకంగా మారాయి. దీనిపై వెంటనే స్పందించి వీధికుక్కలు నివారణ, పునరుత్పత్తి కాకుండ నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మ మల్లారెడ్డి, గన్నవరం గంగాధర్, సామల సతీష్, బొద్దుల శివ కుమార్, గొనె మహేష్ ,మాచర్ల మారుతి,చంద రమేష్ ,సింగని వరుణ్ చింతకుంట సాయికుమార్ ,వీరబత్తిని శ్రీధర్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్లను సందర్శించిన ఇంగ్లాండ్ దేశస్తులు





**అక్షర విజేత,గణపురం :** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శనివారం ఇంగ్లాండ్ దేశానికి చెందిన దంపతులు మిచెల్ రిచర్డ్, ఎలిజబెత్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను శిల్పకళ నైపుణ్యాన్ని రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం ఇంగ్లాండ్ దేశస్థులు ఆలయ శిల్ప సంపదను ఆలయ ప్రాంగణంలోని శివ ద్వారా పాలక విగ్రహాలను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతమని వారు ఈసందర్భంగా అన్నారు.

# కోట గుళ్ళ లో ఘనంగా నాగుల చవితి వేడుకలు

నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం







**అక్షర విజేత, గణపురం :** గణపురంమండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు అనంతరం ఆలయ ప్రాంగణంలోని నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నాగదేవుని పుట్ట వద్ద పాలు పోసి దీపాలను వెలిగించారు. కార్తీక మాస నాగుల చవితి కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు నిర్వహించిన భక్తులకు ఆలయ అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మాధవరావుపల్లి అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలంలోని మాధవరావుపల్లి కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి డబ్ల్యు ఓ మల్లీశ్వరి హాజరై మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారంఅందించడంతోపాటు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యాబోధనజరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మల్లీశ్వరి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి లక్ష్మి, అంగన్వాడీ టీచర్ ,ఏ దివ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మాయమవుతున్న చెత్త డబ్బాలు

చిత్త డబ్బాల గురించి కమిషనర్ కు వినతి పత్రం అందించిన జేఏసీ నాయకులు..



**అక్షర విజేత,కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మాయమవుతున్న చెత్త డబ్బులుమాయమవుతున్న చెత్త డబ్బులు గురించి కమిషనర్ కు వినతిపత్రం అందించిన జేఏసీ నాయకులు గురించి కమిషనర్ కు వినతిపత్రం అందించిన జేఏసీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన చెత్త డబ్బాల వివరాలు కోరడంపై ం గూర్చి.ప్రధానమంత్రి గారి ఆహ్వానంతో దేశవ్యాప్తంగా ప్రారంభించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నాగారం మున్సిపాలిటీలో అనేక చోట్ల చెత్త డబ్బాలు ( డిస్టబిన్స్) ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం ఆ చెత్త డబ్బాలు చాలా చోట్ల మాయమయ్యాయి, కొన్నిచోట్ల ఒక్కటైనా కనిపించడంలేదు. మున్సిపల్ అధికారులను ఈ విషయమై అడిగినప్పుడు సరైన సమాధానం ఇవ్వడం లేదు. కాబట్టి దయచేసి క్రింది వివరాలు మాకు తెలియజేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము నాగారం మున్సిపాలిటీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మొత్తం ఎన్ని చెత్త డబ్బాలు ఏర్పాటు చేయబడ్డాయి.అవి ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేయబడ్డాయి (వార్డు/ప్రాంతాల వారీగా)ప్రస్తుతం ఎన్ని చెత్త డబ్బాలు ఉపయోగంలో ఉన్నాయి మరియు ఎన్ని డబ్బాలు మాయమైనవి/నష్టం జరిగినవి ఈ వివరాలను మున్సిపాలిటీ పారదర్శకత కోసం, ప్రజల అవగాహన కోసం తెలియజేయగలరు.గంగ్ర కమలాకర్ పటేల్ ప్రవీణ్ కుమార్ నాగారం మున్సిపాలిటీ.

# ఇసుక ట్రాక్టర్ సీజ్ కేసు నమోదు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** ఇసుక అనుమతి ఒకవైపు తీసుకొని రవాణా మరొకవైపు చేస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసి డ్రైవర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు శనివారం రోజున ఇల్లంతకుంట పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ లలో కందికట్కూరు గ్రామం వైపు నుండి ఇల్లంతకుంట వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్ స్థానిక తాసిల్దారు ద్వారా కందికట్కూరు గ్రామం నందు ఇసుక రవాణా చేయుటకు అనుమతి పొంది ఇల్లంతకుంట గ్రామం నందు ఇసుక తీసుకొని రాగా వాహన తనిఖీలు ఆ వాహనం ఇసుక కూపన్ పరిశీలించి అనుమతి ఒక గ్రామానికి పొంది మరియొక గ్రామమునకు రవాణా చేయుచున్నారు అని తనిఖీలో తెలిసింది. వెంటనే ఆ యొక్క ట్రాక్టర్ని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ పబ్బతి శ్రీనివాస్ యజమాని దొమ్మటి అజయ్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

# మాదకద్రవ్యాల వ్యసనాలపై అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత ఇల్లంతకుంట:** ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇల్లంతకుంటలో శనివారం మాదకద్రవ్యాల వినియోగం నివారణకు సంబంధించిన 'నశా ముక్త్ భారత్ అభియాన్' లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మిషన్ పరివర్తన జిల్లా వెల్ఫేర్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్ మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల అలవాట్లు వ్యక్తిగత, సామాజిక, కుటుంబ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడకం శారీరక-మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు భవిష్యత్తును చీకట్లోకి నెడుతుందని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ దేవరాజం మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం ఒక్క వ్యక్తినే కాకుండా, కుటుంబాన్ని, సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని అన్నారు. యువత నశావ్యసనాలకు బానిసలు కాకుండా క్రమశిక్షణ, కృషి, ఆత్మవిశ్వాసం అనే మూడు స్తంభాలను తమ జీవితానికి ఆధారంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులకు మాదకద్రవ్యాల హానికర ప్రభావాలను గురించి వివరించారు. చివరగా, డ్రగ్ రహిత సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

# విషజ్వరాలు ప్రబలకుండా నిలువ ఉన్న వర్షపు నీటిని తొలగించండి



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణంలోని 2వ వార్డులో ఇండ్ల మధ్యన ఆగిన వర్షంనీటి తో దోమలు వ్యాప్తి చెంది ప్రజలను కు ట్టడంతో విషజ్వరాలు (డెంగ్యూ, మలేరియా లాంటి) ఇతరత్రా వ్యాధులు ప్రబలి ఆసుపత్రులు పాలవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పట్టణంలోని వీధులలో గుంటలలో నిల్వ ఉన్న వర్షపు నీరు ను వెంటనే తొలగించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి



**అక్షర విజేత ఇల్లంతకుంట:** సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులడు సావణ పెల్లి రాములు అన్నారు ఈనెల 29 30 తేదీలలో జరిగే జిల్లా మహాసభలను శనివారం రోజున ముస్కనిపేట గ్రామంలో కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 28 రంగాల కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసమై ఎనలేని కృషి చేస్తు నిత్యం కార్మికుల పక్షాన నిలబడుతూ ఎన్నో విజయాలను సాధించి రాబోవు భవిష్యత్తు కార్యక్రమాల రూపకల్పనకై ఇట్టి మహాసభలు జరుగుతాయని అన్నారు మండలంలోని ప్రజలు కార్మికులు ఇట్టి మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు జిల్లాలోని ముఖ్యంగా పవర్ ల్లుం ఆశ జిపి అంగన్వాడి మధ్యాహ్న భోజన మున్సిపాలిటీ హమాలి డ్రైవర్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ ఇట్టి మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శ్రావణ పెల్లి ప్రభాకర్ కనకయ్య ఓరుగంటి తిరుపతి మచ్చ స్వామి రమేష్ రాజు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల సంఖ్యను పెంచాలి

కళాశాలల, పాఠశాల సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలి

అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి

ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో కందవాడ, పలుగుట్ట , నారాయణదాసుగూడ వార్డుకు గత నెల రోజులుగా బస్సు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ కంట్రోలర్ నీ అడిగితే అవును నెల రోజుల నుంచి బస్సు రావడం లేదని అన్నారు. వికారాబాద్ డిపో మేనేజర్ కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. ఈ సమస్యని పరిష్కరించాలని వికారాబాద్ డిపో మేనేజర్ కి పేర్కొన్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# వెంపటి లక్ష్మీబాయి కి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకటేశ్వరరావు మాతృమూర్తి లక్ష్మీబాయి వయోభారంతో ఇటీవల దైవ సన్నిధికి చేరిన సంగతి విధితమే. శనివారం సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కోదాడలోని వారి నివాసములో లక్ష్మీ బాయ్ చిత్రపటానికి పూలు మాలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన వారిలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కర్నాటి కిషన్ ఆర్యవైశ్య మహాసభ మాజీ కోశాధికారి బొమ్మిడి లక్ష్మీనారాయణ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కొండా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# రామ చంద్రునాయక్ మంత్రి పదవి ఇవ్వాలి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇంతవరకు లంబాడ, గిరిజనులకు సంబంధించిన ఒక మంత్రి కూడా లేరని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడి బిడ్డలకు అన్యాయం జరుగుతుందని, గోర్మాటి మంత్రి ఉంటే మా లంబాడి జాతి అన్యాయం జరగదని తెలిపారు. మా సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్నామని అన్నారు.

అక్షర విజేత



# తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఆర్టిజన్ల హక్కుల కోసంసాధన



**అక్షర విజేత మెదక్ :** ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కులు, హామీలు, మరియు వేతన సమానత్వం సాధనకై తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని డివిజన్ల నుండి వందలాది మంది ఆర్టిజన్ కార్మికులు, విద్యుత్ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ సాయిలు చంద్రరెడ్డి, కో–చైర్మన్ ఎస్. శ్రీధర్ గౌడ్, రాష్ట్ర నాయకులు ప్రశాంత్ హాజరై, ఆర్టిజన్ల సమస్యలపై ప్రభుత్వ దృష్టిని సారించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. సభ ప్రారంభంలో జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకులు విద్యుత్ శాఖలో కొనసాగుతున్న అన్యాయాలు, అప్రజాస్వామిక నిర్ణయాలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ ఉద్యోగులు విద్యార్హత ఆధారంగా ఉన్నత స్థాయి పోస్టులకు కన్వర్షన్ కల్పించాలని యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు తగిన అర్హతలు ఉన్నప్పటికీ వారిని ప్రమోషన్ లేకుండా కిందస్థాయి ఉద్యోగాల్లో ఉంచడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ విధంగా విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ ఇవ్వడం ద్వారా విద్యుత్ శాఖలో నైపుణ్యం పెరిగి పనితీరు మెరుగవుతుందని నాయకులు తెలిపారు. ఏపీఎస్ఆర్పీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రిసీవ్డ్ కమిషన్ పే రూల్స్ ప్రకారం వేతనాలు, ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పాత రూల్స్‌ను అమలు చేయకపోవడం వల్ల ఆర్టిజన్ ఉద్యోగులు ఆర్థికంగా, హోదా పరంగా వెనుకబడిపోయారని తెలిపారు. అనేకమంది విద్యుత్ శాఖలో చాలా కాలంగా పని చేస్తూ ఉన్నా, వారిని ఆర్టిజన్‌గా గుర్తించకుండా వదిలేయడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. వారు కూడా విద్యుత్ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నారని, వారికి కూడా రిజర్వేషన్ హక్కులు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. అనేక ఏళ్లుగా కాంట్రాక్ట్ లేదా తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న 'అన్ మెన్ వర్కర్' లను రెగ్యులర్ చేయాలని జేఏసీ స్పష్టంగా కోరింది. ఈ వర్గం ఉద్యోగులు విద్యుత్ రంగంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్నారని, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించకపోవడం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. రెగ్యులరైజేషన్ జరిగితే మాత్రమే కుటుంబాలకు భద్రత కలుగుతుందని, ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని నాయకులు వ్యాఖ్యానించారు. జీవో నంబర్ 11 ప్రకారం పీస్ మెంట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని నాయకులు కోరారు. నెలకు 30 రోజుల పూర్తి పనిని కల్పించాలని కూడా డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ కార్మికులు అరకొర వేతనాలతో బతకలేని స్థితిలో ఉన్నారని, వారు కూడా విద్యుత్ శాఖలో సమానంగా పనిచేస్తూ ఉన్నారని గుర్తు చేశారు. విద్యుత్ శాఖలో ఎక్కడో ఒక ప్రాంతంలో మాత్రమే అమలు అవుతున్న నిర్ణయాలు, మరెక్కడో అమలు కాకపోవడం కార్మికుల మధ్య విభజన సృష్టిస్తున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే శాఖలో పని చేసే ఇద్దరు ఉద్యోగులకు వేర్వేరు నిబంధనలు వర్తించడం అన్యాయమని, ప్రభుత్వం వెంటనే దీనిపై సమీక్ష చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై సరైన దృష్టి సారించలేదని, పలుమార్లు ప్రతినిధి బృందాలు కలిసినా ఫలితం లేకపోయిందని నాయకులు తెలిపారు. ఆర్టిజన్ ఉద్యోగులు విద్యుత్ శాఖలో వెన్నెముకలుగా ఉన్నారని గుర్తించి, వారి హక్కులు సాధించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఉద్యమం ప్రారంభిస్తామని జేఏసీ నేతలు ప్రకటించారు. అన్ని జిల్లాల్లో ఒకే రోజు ఆర్టిజన్ ర్యాలీలు, సమ్మెలు, ధర్నాలు చేపట్టాలని నిర్ణయించారు. కార్మికులు ఏకమై పోరాటం చేస్తే తప్ప హక్కులు సాధ్యమవ్వవని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్టిజన్ కమిటీకి కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా స్వామి కరీంనగర్, కో–చైర్మన్‌గా షాదుల్లా దుర్గా నాయక్, వైస్ చైర్మన్‌లుగా కుమార్ యాదవ్, రవికుమార్, ప్రదీప్ గౌడ్, సుధాకర్, కోశాధికారిగా రాజ్ కుమార్ జైన్, సెక్రటరీలుగా రవీందర్, యువరాజ్, శ్రీనివాస్, ప్రదీప్, అంజన్ కుమార్, వరుణ్ రెడ్డి, వడ్ల నాగరాజు, రవికుమార్ ఎం, సంతోష్, కృష్ణకాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి. రాజు, శివకుమార్, అశోక్, ప్రశాంత్, భాస్కర్, కరుణాకర్, మొగులప్ప, పి. ప్రతాప్ రెడ్డి తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వందలాది మంది ఉద్యోగులు "ఆర్టిజన్ హక్కులు మా ప్రాణాలు", "ఒకటే విద్యుత్ శాఖ %-% ఒకటే న్యాయం" అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానంలో న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గమని ప్రతిజ్ఞ చేశారు. నాయకులు చివరగా మాట్లాడుతూ ఆర్టిజన్ ఉద్యమం ద్వారా సమానత్వం, న్యాయం సాధ్యమని, ప్రతి ఉద్యోగి దీనిని తమ వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్టిజన్ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి, ప్రభుత్వం స్పందించే వరకు ప్రతి డివిజన్‌లో బలమైన సమన్వయం కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశం ఆర్టిజన్ ఉద్యోగులలో కొత్త ఉత్సాహం నింపింది. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు ఇప్పుడు ఐక్య పోరాటం ద్వారా సాధ్యమవుతాయని కార్మికులు విశ్వాసం వ్యక్తం చేశారు. నాయకుల మాటల్లో స్పష్టత, కార్మికుల ఆవేదనలో శక్తి కనిపించిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రారంభించిన ఈ ఉద్యమం రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విశాల రూపం దాల్చే అవకాశం ఉన్నదని ఉద్యోగ వర్గాలు భావిస్తున్నాయి. హక్కుల సాధన కోసం ఉమ్మడి మెదక్ జిల్లాలో భవితవ్య నిర్ణయాత్మక సమావేశం ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కులు, హామీలు, మరియు వేతన సమానత్వం సాధనకై తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని డివిజన్ల నుండి వందలాది మంది ఆర్టిజన్ కార్మికులు, విద్యుత్ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ సాయిలు చంద్రరెడ్డి, కో–చైర్మన్ ఎస్. శ్రీధర్ గౌడ్, రాష్ట్ర నాయకులు ప్రశాంత్ హాజరై, ఆర్టిజన్ల సమస్యలపై ప్రభుత్వ దృష్టిని సారించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. సభ ప్రారంభంలో జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకులు విద్యుత్ శాఖలో కొనసాగుతున్న అన్యాయాలు, అప్రజాస్వామిక నిర్ణయాలపై ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్టిజన్ ఉద్యోగులు విద్యార్హత ఆధారంగా ఉన్నత స్థాయి పోస్టులకు కన్వర్షన్ కల్పించాలని యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు తగిన అర్హతలు ఉన్నప్పటికీ వారిని ప్రమోషన్ లేకుండా కిందస్థాయి ఉద్యోగాల్లో ఉంచడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ విధంగా విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ ఇవ్వడం ద్వారా విద్యుత్ శాఖలో నైపుణ్యం పెరిగి పనితీరు మెరుగవుతుందని నాయకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ రిసీవ్డ్ కమిషన్ పే రూల్స్ ప్రకారం వేతనాలు, ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పాత రూల్స్‌ను అమలు చేయకపోవడం వల్ల ఆర్టిజన్ ఉద్యోగులు ఆర్థికంగా, హోదా పరంగా వెనుకబడిపోయారని తెలిపారు. అనేకమంది విద్యుత్ శాఖలో చాలా కాలంగా పని చేస్తూ ఉన్నా, వారిని ఆర్టిజన్‌గా గుర్తించకుండా వదిలేయడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. వారు కూడా విద్యుత్ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నారని, వారికి కూడా రిజర్వేషన్ హక్కులు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. అనేక ఏళ్లుగా కాంట్రాక్ట్ లేదా తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న 'అన్ మెన్ వర్కర్' లను రెగ్యులర్ చేయాలని జేఏసీ స్పష్టంగా కోరింది. ఈ వర్గం ఉద్యోగులు విద్యుత్ రంగంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్నారని, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించకపోవడం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. రెగ్యులరైజేషన్ జరిగితే మాత్రమే కుటుంబాలకు భద్రత కలుగుతుందని, ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని నాయకులు వ్యాఖ్యానించారు. జీవో నంబర్ 11 ప్రకారం పీస్ మెంట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని నాయకులు కోరారు. నెలకు 30 రోజుల పూర్తి పనిని కల్పించాలని కూడా డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ కార్మికులు అరకొర వేతనాలతో బతకలేని స్థితిలో ఉన్నారని, వారు కూడా విద్యుత్ శాఖలో సమానంగా పనిచేస్తూ ఉన్నారని గుర్తు చేశారు. విద్యుత్ శాఖలో ఎక్కడో ఒక ప్రాంతంలో మాత్రమే అమలు అవుతున్న నిర్ణయాలు, మరెక్కడో అమలు కాకపోవడం కార్మికుల మధ్య విభజన సృష్టిస్తున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే శాఖలో పని చేసే ఇద్దరు ఉద్యోగులకు వేర్వేరు నిబంధనలు వర్తించడం అన్యాయమని, ప్రభుత్వం వెంటనే దీనిపై సమీక్ష చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై సరైన దృష్టి సారించలేదని, పలుమార్లు ప్రతినిధి బృందాలు కలిసినా ఫలితం లేకపోయిందని నాయకులు తెలిపారు. ఆర్టిజన్ ఉద్యోగులు విద్యుత్ శాఖలో వెన్నెముకలుగా ఉన్నారని గుర్తించి, వారి హక్కులు సాధించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఉద్యమం ప్రారంభిస్తామని జేఏసీ నేతలు ప్రకటించారు. అన్ని జిల్లాల్లో ఒకే రోజు ఆర్టిజన్ ర్యాలీలు, సమ్మెలు, ధర్నాలు చేపట్టాలని నిర్ణయించారు. కార్మికులు ఏకమై పోరాటం చేస్తే తప్ప హక్కులు సాధ్యమవ్వవని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్టిజన్ కమిటీకి కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా స్వామి కరీంనగర్, కో–చైర్మన్‌గా షాదుల్లా దుర్గా నాయక్, వైస్ చైర్మన్‌లుగా కుమార్ యాదవ్, రవికుమార్, ప్రదీప్ గౌడ్, సుధాకర్, కోశాధికారిగా రాజ్ కుమార్ జైన్, సెక్రటరీలుగా రవీందర్, యువరాజ్, శ్రీనివాస్, ప్రదీప్, అంజన్ కుమార్, వరుణ్ రెడ్డి, వడ్ల నాగరాజు, రవికుమార్ ఎం, సంతోష్, కృష్ణకాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి. రాజు, శివకుమార్, అశోక్, ప్రశాంత్, భాస్కర్, కరుణాకర్, మొగులప్ప, పి. ప్రతాప్ రెడ్డి తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వందలాది మంది ఉద్యోగులు "ఆర్టిజన్ హక్కులు మా ప్రాణాలు", "ఒకటే విద్యుత్ శాఖ %-% ఒకటే న్యాయం" అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానంలో న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గమని ప్రతిజ్ఞ చేశారు. నాయకులు చివరగా మాట్లాడుతూ ఆర్టిజన్ ఉద్యమం ద్వారా సమానత్వం, న్యాయం సాధ్యమని, ప్రతి ఉద్యోగి దీనిని తమ వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్టిజన్ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి, ప్రభుత్వం స్పందించే వరకు ప్రతి డివిజన్‌లో బలమైన సమన్వయం కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశం ఆర్టిజన్ ఉద్యోగులలో కొత్త ఉత్సాహం నింపింది. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు ఇప్పుడు ఐక్య పోరాటం ద్వారా సాధ్యమవుతాయని కార్మికులు విశ్వాసం వ్యక్తం చేశారు. నాయకుల మాటల్లో స్పష్టత, కార్మికుల ఆవేదనలో శక్తి కనిపించిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రారంభించిన ఈ ఉద్యమం రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విశాల రూపం దాల్చే అవకాశం ఉన్నదని ఉద్యోగ వర్గాలు భావిస్తున్నాయి.

# పత్తి కొనుగోలు లో అక్రమ ల కి పాల్పడితే కఠిన చర్యలుబీ

## రైతులను మోసం చేస్తే ఎంతటి వారి నేనా ఉపేక్షించేది లేదు.

## కపాస్ కిసాన్ యాప్ ను పత్తి రైతులు వినియోగించుకోవాలిబీ

## సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి.

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పత్తి కొనుగోలు లో అక్రమ ల కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ప్రతి ఒక్క పత్తి రైతు కపాస్ కిసాన్ యాప్ ను వినియోగించుకోవాలనీ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని బాలే ల గ్రామంలోనీ మజీ%శీ%త్ కాటన్ మిల్లు లో సి. సీ. ఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి మాట్లాడుతూ.. రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, గత ప్రభుత్వం పత్తి రైతులను పట్టించుకోకపోవడంతో రైతులు గోసపడ్డారన్నారు. రైతుల కోసం ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి ఒక్క పత్తి రైతు ఇక పత్తిని అమ్ముకోవడం చాలా సులభమని పేర్కొన్నారు. ప్రతి పత్తి రైతు ఈ కపాస్ కిసాన్ యాప్ లో ఏ తేదీన, ఏ సమయాన ఏ మిల్లులో అమ్ముకోవాలో స్లాట్ బుక్ చేసుకోనే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్క రైతు తమ సమయానికి అనుకూలంగా పత్తిని తాలు లేకుండా, గింజ లేకుండా, రంగు మారిన పత్తిని ఎండపెట్టుకొని కపాస్ కిసాన్ యాప్ లో సూచించిన మిల్లులో అమ్ముకోవాలని సూచించారు. పత్తి తేమ శాతం 8%.నుండి 12% ఉంటే మద్దతు ధర పొందచ్చుఅన్నారు. నవంబర్ నెల లో ప్రారంభించాల్సిన సి సీ ఐ కొనుగోలు కేంద్రాన్ని రైతుల కోసం 20 రోజుల ముందుగానే ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామాలలో ఎవరైనా పత్తి కోసం తక్కిడి తూకాలు వేసి రైతులను మోసం చేస్తే ఎంతటి వారి నేనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతుల కోసం గ్రామాలలో ఏఈఓ ల వద్ద క్లస్టర్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. అలాగే సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో, మిల్లులలో కపాస్ కిసాన్ యాప్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీఐ కేంద్రాలకు తరలిస్తున్న పత్తి రైతుల వద్ద ఎవరైనా లంచం అడిగితే 7330733970 ఫోన్ నెంబర్ కి ఫోన్



చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో కానీ సిసిఐ కేంద్రాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో కి వెళ్లి తూనికల కొలతల శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని తనిఖీలు చేపడతామన్నారు. రైతుల కోసం నిరంతరం కృషి చేస్తూ వారి ప్రయోజనాలను కాపాడుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ అధికారి నాగేశ్వర్ శర్మ, సిసీఐ అధికారి గిరీష్, వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎండి ఫసియోద్దీన్ (ముక్రమ్), అసిస్టెంట్ సెక్రటరీ వెంకటరెడ్డి, యూడిసి కాసిం, బలేంల గ్రామ మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మిల్లు యాజమాన్యాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కల్పించడమే ధ్యేయంగా హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ,అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేళాను చేపట్టినట్లు



తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన ,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు. జారీచేసినవారు జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేటలి

# జనరల్ ఆసుపత్రిలో రేడియాలజిస్ట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది

## అన్ని జబ్బులకు సరిపడా మందులు లేక ప్రవేట్ మెడికల్ షాప్ మందులే ఆధారం

## బీసీ జేఏసీ జిల్లాఅధ్యక్షులు భద్ర బోయిన సైదులు




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** సూర్యాపేట. గత రెండు మూడు నెలల నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రేడియాలజిస్ట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్ర బోయిన సైదులు అన్నారు. శనివారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం విలేకరులతో మాట్లాడారు. జర్నల్ ఆస్పత్రిలో డాక్టర్లు పిస్క్రిప్షన్ షీట్ పై రాసే మందులు ఆస్పత్రిలో అన్ని దొరకడం లేవని ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సిన అవసరం వస్తుందని రోగులకు సంబంధించినటువంటి అన్ని మందులను పూర్తిగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నటువంటి అన్నిపీహెచ్ సిలో సరియైన వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక మంత్రి, జిల్లా కలెక్టర్ నీ కోరుతున్నామని తెలియజేశారు. అన్ని పీహెచ్ సీ లలో అరకొర సిబ్బందితో నడిపిస్తున్నారని వర్షాకాలం వచ్చిందంటే సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొని ప్రవేట్ హాస్పిటల్ ని ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఎమ్మారై స్కానింగ్ లేకపోవడం అనేది చాలా విచిత్రంగా అనిపిస్తుంది అని అన్నారు. బీసీ జేఏసీ తరఫున జిల్లా ఉన్నతాధికారులను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగాదేనని లేనిచోట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలుపుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బైరోజు మదనాచారి, బడుగుల నాగార్జున యాదవ్, మట్టిపల్లి నాగరాజు, ముత్యపు నాగేంద్రబాబు, యోగి, శ్యామ్, నరేష్, అఖిలేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంటిఏఆర్ కంపెనీ కార్మిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బాలానగర్‌లోని ఎంటిఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థలో జరిగిన కార్మికుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ భారత ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికై, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పై గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎంటిఏఆర్ కంపెనీ యాజమాన్యంతో చర్చించి 359 మంది కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా మార్చాం, కార్మికుల కోసం క్యాంటీన్ ఏర్పాటు చేశాం, బేసిక్ వేతనాన్ని 30% నుండి 50%కు పెంచాం, నాపై నమ్మకం ఉంచి గెలిపించిన కార్మికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు, భవిష్యత్తులో కూడా ప్రతి కార్మికుడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిఏఆర్ కంపెనీ బి.ఆర్.టి.యు యూనియన్ జనరల్ సెక్రటరీ మాయ రాజయ్య, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సత్యప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు వెంకటేశ్వర రెడ్డి, సమ్మయ్య, రాయుడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మందుమూల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన కొబ్బరి నాగరాజు నాగ శేషు



**అక్షర విజేత, ఉప్పల్ :** మెదక్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్న పుట్టినరోజు సందర్భంగా కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొబ్బరినూరి నాగశేషు ఆధ్వర్యంలో కాప్రా మండల ఆఫీస్ దగ్గర కేక్ కట్ చేయించడం జరిగింది మరియు వారి నివాసం వద్ద కూడా కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ% లో కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, ఏ.ఎం.సీ మాజీ డైరెక్టర్ కొబ్బరినూరి నాగరాజు, ఏ.ఏం.సి డైరెక్టర్ పూర్ణ యాదవ్, ఓ శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్,యు వినోద్, జగదీష్ గౌడ్, శ్యామ్ చారి, మురళి ,రాజు, సతీష్ యాదవ్, షాబుద్దీన్. కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ గౌడ్, కాప్రా ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ జగదీష్ శ్రీకాంత్ గౌడ్, రిజ్వాన ఖాన్, శ్రీహరి, పవన్ కుమార్,మల్లారెడ్డి ,బాబురావు,నరేంద్ర గౌడ్, ముర్తుజా, సోమనాథ్, ఇమ్రాన్, సంతోష్ చారి, జీవన,ప్రదీప్, మనోజ్ అహ్మద్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చలి పంజాకు గురికాకుండా



సాధారణంగానే శీతకాలంలో రోగ నిరోధక శక్తి తగ్గితుంది. మరీ ముఖ్యంగా గర్భిణులపై చలి తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గుతోపాటు కీళ్లు పట్టేయడం, పొడిచర్మం వంటి సమస్యలు వారిని ఇబ్బంది పెడతాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే.. చలికాలంలో గర్భిణులు ఇబ్బంది పడకుండా ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలి వాతావరణం, పదేపదే మూత్రానికి వెళ్లాల్సిరావడం వల్ల.. ఈ కాలంలో గర్భిణులు నీళ్లు తక్కువగా తాగుతుంటారు. దాంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. అయితే, గర్భిణుల్లో డీహైడ్రేషన్ చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది. శరీరంలో తగినంతగా నీటి స్థాయిలు లేకపోతే.. ఉమ్మనీరు తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది బిడ్డ ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పరిస్థితి అలాగే కొనసాగితే.. ముందస్తు డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి.. ఏ కాలమైనా తగిన మోతాదులో నీళ్లు తాగడం మంచిది. ఈ కాలంలో చర్మం పొడిబారడం సహజం. ఇక గర్భిణుల్లో పొట్ట పెరిగేకొద్దీ చర్మం సాగుతూ ఉంటుంది. దాంతో చర్మం పగిలి.. ఆ ప్రదేశంలో దురద పెడుతుంది. చలికాలంలో ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. అందుకే.. వైద్యుల సూచన మేరకు ప్రత్యేక క్రీములు, లోషన్లు, నూనెలు రాసుకోవాలి. రోజుకు ఒకటి రెండుసార్లు పొట్ట భాగంలో నెమ్మదిగా మసాజ్ చేసుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవడంతోపాటు చర్మం తేమగా ఉంటుంది. ప్రసవం తర్వాత స్ట్రెచ్‌మార్క్స్ రాకుండా కూడా తోడ్పడుతుంది. చలికాలంలో వేధించే మరో ప్రధాన సమస్య.. కీళ్లనొప్పులు. చలి గాలులకు శరీరంలోని రక్తనాళాలు కుంచించుకుపోయి.. రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. దాంతో కండరాలు, కీళ్లు బిగుసుకుపోతాయి. గర్భిణులను ఈ సమస్య మరింత ఎక్కువగా వేధిస్తుంటుంది. దీనినుంచి బయటపడేందుకు.. వైద్యుల సలహా మేరకు నిపుణుల ఆధ్వర్యంలో 'అరోమా థెరపీ' చేయించుకోవడం మంచిది. లావెండర్, టీ ట్రీ, యూకలిప్టస్ వంటి నూనెలతో శరీరాన్ని సున్నితంగా మసాజ్ చేయించుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. శారీరక నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

# ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక







దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు అపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది. తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది. విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది.

### కనువిందు చేసే అందాలు

చేతిలో డబ్బుల్లేని కాలం దాపురించడంతో బతుకు దెరువు కోసం కూలీనాలీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గూడేల్లో దర్జాగా ఉన్న బంజారా బతుకులు పట్నాల్లో పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో వాళ్లకే సొంతమైన అల్లికలు చిక్కుల్లో పడ్డాయి. అలా మెరిసే అద్దాలు దారాల కుట్లకు దూరమయ్యాయి. రంగురంగుల అతుకులు ఆదరించేవాళ్లు లేక గతుక్కుమన్నాయి. అల్లి'కళ'కు దూరమై సంప్రదాయ వస్త్రశ్రేణిని కాదని సింథటిక్ చీరలు చుట్టుకుంటున్నారు బంజారా మహిళలు. ఆరోగ్యవంతమైన వస్త్రధారణ వదిలి రోగాల్ని అంటించే వస్త్రాలను ఆదరిస్తున్నారు. ఈ దయనీయమైన స్థితిని ఆశా పాటిల్ గుర్తించింది. విజయపురలో పుట్టిన ఆమె చిన్నప్పటి నుంచి లంబానీల దుస్తులు, వాటి ప్రత్యేకతలను ముచ్చటపడి చూస్తూ ఉండేది. కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల లంబాడీల దుస్తులు మాయమవడం ఆమెను కలచి వేసింది. ఆ సామాజిక వర్గంలో ఎంబ్రాయిడరీ మెలకువలు తెలిసిన మహిళల్ని చేరదీసి ఆ కళను బతికించే పనికి పూనుకున్నది. బంజారా కసూతి అనే సంస్థను ప్రారంభించింది. సృజనాత్మకమైన అల్లికల్లో చేతి వృత్తుల వారి నైపుణ్యాలను, సంప్రదాయ దుస్తులను కాపాడుకోవడం ఈ సంస్థ లక్ష్యం.

### పల్లెల్లో ఫ్యాషన్ పాఠాలు

హస్తకళలు, సంస్కృతిని కాపాడుకోవడం కోసం పాటుపడితే కడుపునిండట్లేదనే హస్తకళాకారులు ఇతర వృత్తులకు మారిపోతున్నారు. ఈ రెండు పరిణామాలతో ఎన్నో హస్తకళలు అంతరించి పోతున్నాయి. అవసాన దశలో ఉన్న లంబాడీ ఎంబ్రాయిడరీ, చేనేత హస్తకళలను కాపాడుకోవాలంటే ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడం కూడా బంజారా కసూతి లక్ష్యంగా పెట్టుకుంది. విజయపుర సమీప గ్రామాలను ఒక యూనిట్‌గా ఆశా పాటిల్ ఎంపిక చేసుకుంది. ఆ గ్రామాల్లో అల్లిక నైపుణ్యం ఉన్న 18 మంది బంజారా మహిళలను గుర్తించింది. వారంతా కలిసి పనిచేసేందుకు, కొత్త పనులు నేర్చుకునేందుకు సిద్ధపడ్డారు. మార్కెట్‌కి అనుగుణంగా ఆధునిక దుస్తులపై లంబాడీల అల్లికల డిజైన్లు వేసేందుకు వాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఎంబ్రాయిడరీలో వాళ్లకు ఉన్న నైపుణ్యంతోపాటు అందులో రాటుదేలేలా, పనిచేసేలా ప్రోత్సాహాన్ని అందించింది ఆశా. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఆధునిక దుస్తులు, మార్కెట్ గురించి అవగాహన కల్పించింది. బంజారా కసూతి ప్రయాణం మొదలైన తర్వాత ఆశా పాటిల్‌తో కలిసి పనిచేసేందుకు సీమా కిశోర్ చేయి కలిపింది. ఇద్దరూ కలిసి లంబాడీ కళను, సంప్రదాయాలను కాపాడుతూ రేపటి కోసం కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.


### అద్దాల మెరుపులెన్నో

బంజారా కసూతి లక్ష్యం నెరవేర్చేందుకు ఖాదీ, కాటన్, లినెన్, మిక్స్ ఫ్యాబ్రిక్‌లతో రూపొందించిన దుస్తులపై అల్లికల డిజైన్లను వేయించడం మొదలుపెట్టారు. సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాల నెక్, హ్యాండ్ బార్డర్‌లపై అద్దాల మెరుపులు, రంగుల అల్లికలతో ఫ్యాషన్ మార్కెట్‌కి కొత్తందాలు పరిచయం చేశారు. చీరలు, రవికెలకు ఈ అల్లికలు మరింత సొబగుగా కుదిరాయి. ఇక పాశ్చాత్య దుస్తులపై వేసిన బంజారా కసూతి డిజైన్లకు విశేషంగా ఆదరణ లభించింది. యువత డిమాండ్‌కు అనుగుణంగా బంజారా అతివలు అద్భుతాలు చేశారు. ఈ విజయం తర్వాత వస్త్రంతో తయారుచేసిన హ్యాండ్ బ్యాగులు, కుషన్లపై కూడా బంజారా అద్దాల మెరుపులు అద్ది ఇల్లు చక్కదిద్దుకుంటున్నారు.

### ప్రౌడ్ బంజారా

చేనేత వస్త్రాలను, ఎంబ్రాయిడరీని ఈతరానికి నచ్చేలా తీర్చిదిద్దడంలో బంజారా కసూతి కృషి ఫలించింది. అనుకున్నట్టే వాళ్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరడంతో వేరే వ్యవసాయ పనులకు వెళ్లకుండా పూర్తిగా అల్లికలు, కుట్ల పనుల్లోనే ఉండిపోయారు ఆ మహిళలు. ఒక ప్రాంతంలో విజయవంతమైన ఈ ప్రయోగాన్ని మిగతా ప్రాంతాలకు విస్తరిస్తూ పోయారు ఆశా, సీమా. ఇప్పుడు మొత్తం అయిదు ప్రాంతాల్లో బంజారా కసూతి పని చేస్తున్నది. అరవై మంది మహిళలు ఎంబ్రాయిడరీనే జీవనాధారంగా ఎంచుకుని బతుకుతున్నారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ అల్లికను రేపటి తరం మరచిపోకుండా కాపాడుకునేందుకు వారికి బంజారా కసూతి ఓ అవకాశం కల్పించింది. అంతేకాదు లంబాడీల వేషభాషలపై సమాజంలో ఉండే చిన్నచూపు వల్ల వాళ్ల పిల్లల్లో న్యూనతాభావం పెరిగింది. సంప్రదాయ దుస్తులు ధరించడానికి ఆసక్తి చూపట్లేదు. బంజారా కసూతి ప్రయోగంతో బంజారా వస్త్ర శ్రేణికి నగరాల్లో ఆదరణ పెరిగింది. దీంతో తమ వారసత్వ దుస్తు లు ధరించడం కోసం ఆసక్తి చూపడమే కాదు గర్వంగా భావిస్తున్నారు బంజారా అతివలు.

# సీఎం ఎంపికలో చారిత్రక తప్పిదం



పురాతన పార్టీగా పేరున్న కాంగ్రెస్ దేశంలోని మూడు రాష్ట్రాల్లో మాత్రమే సొంతంగా అధికారంలో ఉన్నది. వాటిలో దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక ఒకటైతే, అతికష్టం మీద అధికారంలోకి వచ్చిన తెలంగాణ రెండవది. పద్నాలుగేండ్ల పాటు ఉద్యమాన్ని నడిపించి, మరో పదేండ్లు ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. కానీ, ఆ పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి ఎంపికలో చారిత్రక తప్పిదం చేసినట్టు కనిపిస్తున్నది. రాష్ట్రంలోని మిగతా సీనియర్ నాయకులను కాదని ఓటుకు నోటు కేసులో చిక్కుకున్న రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడం ఆ పార్టీ చేసిన అతి పెద్ద తప్పిదంగా మారింది. కనీసం మంత్రిగా కూడా అనుభవం లేని రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలో ముఖ్యమంత్రిగా ఎలాంటి మార్పులు తీసుకురాకపోగా రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల అరెస్టులు, సోషల్ మీడియా వ్యాఖ్యలపై పోలీసు కేసులు ఆ పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంపై కక్షగట్టి కేసీఆర్, కేటీఆర్ లాంటి నాయకులపై ఉన్న కోపాన్ని తీర్చుకోవడానికి ప్రభుత్వాన్ని వాడుకుంటున్నారు. 'ఫార్ములా-ఈ' కార్ రేసు కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయాలనే ఆతృతతో ఉన్న రేవంత్‌రెడ్డి ఎంతకైనా దిగజారేందుకు ప్రయత్నిస్తున్నారు. కేటీఆర్ లాంటి నాయకుడిని అరెస్టు చేసి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను భయపెట్టాలని చూస్తున్న ఆయన ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావడం లేదు. ఇవన్నీ కాంగ్రెస్ పరువును దిగజార్చుతున్నాయి. ఒక జాతీయ పార్టీ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా దిగజారడం ఇదే మొదటిసారి కావచ్చు. ఇలాగే తన వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ వైషమ్యాల కోసం ఇలాగే సమయం వృథా చేస్తే ఆ నష్టం కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు ఈ రాష్ట్ర ప్రజలకు కూడా జరుగుతుంది. ఇక తెలంగాణ ఉద్యమ చిహ్నాలను, రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలను మార్చే ఉద్దేశంతో ఉన్న ఆయన మొదట రాజముద్రను మార్చాలని ప్రయత్నించి భంగపడ్డారు. తర్వాత టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. ఇలా పేర్లు, చిహ్నాల మార్పులపై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఆయన జాతీయస్థాయిలో బీజేపీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటాలకు, విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన వైఖరితో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పరువు పల్చనయ్యే అవకాశం ఉన్నది. ఇక, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు విషయంలోనూ రేవంత్‌రెడ్డి విఫలమయ్యారు. ఇప్పటివరకు రుణమాఫీ పూర్తికాలేదు. దానికోసం ఆశగా ఎదురు చూసిన రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించి, ఇప్పుడు రూ.12వేలు మాత్రమే ఇస్తామని స్పష్టం చేశారు. ఇలా హామీలు ఇచ్చి అమలు చేయలేకపోతే రేవంత్‌రెడ్డి మాత్రమే వ్యక్తిగతంగా బాధ్యుడు కాదు, ఆ పార్టీ జాతీయ నాయకత్వం కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. లేదంటే తెలంగాణలోనే కాదు, మరే రాష్ట్రంలోనూ ప్రజలు ఆ పార్టీని నమ్మరు. అంతెందుకు మహారాష్ట్రలో కాంగ్రెస్ హామీలను ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణలో అమలు చేయని హామీలు తమకెందుకని అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారు. హామీల అమలుపై కంటే కక్ష రాజకీయాలపై దృష్టిపెడితే ఫలితాలు ఇలాగే ఉంటాయని గ్రహించిన ఆ పార్టీ మహారాష్ట్రలో కర్ణాటక, తెలంగాణ హామీల మాట ఎత్తొద్దని నాయకులకు నిర్దేశించింది. చివరికి కాంగ్రెస్ పార్టీ జరిపిన విజయోత్సవాలకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రావడానికి సుముఖత చూపలేదంటే రేవంత్ సారథ్యంలోని ఆ పార్టీ ఏ మేరకు విజయం సాధించిందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది కాలంలో అసలు తెలంగాణలో కనిపించదగిన మార్పేమీ రేవంత్‌రెడ్డి తీసుకురాలేకపోయారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న ఆయన ఏడాది గడుస్తున్నా ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఏదైనా జాతీయ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మిగతా రాష్ట్రాల్లోనూ చెప్పుకొని ప్రచారం చేసుకుంటుంది. కానీ, తెలంగాణ విషయంలో మాత్రం ఆ పార్టీ జాతీయ నాయకత్వం చెప్పుకోవడానికి సంకోచిస్తున్నది. మామూలుగా కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రులను మార్చే అలవాటు ఉన్నది. కానీ, ఎదురుచూసి నిర్ణయం తీసుకుందామన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి రేవంత్ దూకుడు మనస్తత్వం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. అధిష్ఠానం సూచనలను తెలంగాణ పాలకులు ఏ మాత్రం పట్టించుకోవట్లేదన్న విమర్శలున్నాయి. మిగతా నాయకులతో అంటీముట్టనట్టు వ్యవహరించడం వల్ల ఆయనపై అధిష్ఠానం గతంలో సీరియస్ అయిన విషయం అందరికీ తెలిసిందే. రూ.15 వేల రైతు భరోసాపై వెనక్కి తగ్గడంపై క్యాబినెట్ సహచరుల సూచనలను ఆయన పట్టించుకున్నట్టు కనిపించలేదు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డికి ప్రతిపక్షాలు చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు విశేష స్థాయిలో ఎందుకు ఉంటుందన్న విషయాన్ని గ్రహించడం లేదు. లగచర్ల సహా ప్రతిపక్షాలు చేసే ఏ పోరాటాలకైనా ప్రజలు భారీగా మద్దతునిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆమె అమలుచేసిన సం క్షేమ పథకాలా? లేదంటే ఆమె విధించిన ఎమర్జెన్సీ నా? అన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచించుకోవాలి. తెలంగాణలో ఎలాగూ విశ్వాసం కోల్పోయింది. ఇప్పటికైనా తెలంగాణలోని నాయకత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం సరైన మార్గ నిర్దేశం చేయకపోతే మిగతా రాష్ట్రాల్లోనూ ఆ పార్టీకి అదే గతి పడు తుంది. ఇందులో అనుమానం లేదు.

# మీ కాళ్లు బలహీనంగా ఉన్నాయా వీటిని తినండి.. దృఢంగా మారుతాయి



శరీరంలోని అన్ని అవయవాలు బలంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్రతి ఒక్క అవయవం ఆరోగ్యంగా, దృఢంగా ఉంటేనే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ క్రమంలోనే కొందరు శరీరం ఎంత దృఢంగా ఉన్నప్పటికీ కాళ్లు బలహీనంగా ఉంటాయి. అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా ఉంటుంది. అలాగే కండరాల నిర్మాణం కూడా సరిగ్గా ఉండదు. దీంతో పాదాల నొప్పులు వస్తుంటాయి. అయితే సరైన ఆహారం తీసుకుంటే శరీరంలోని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉండి కండరాల నిర్మాణం జరగాలంటే ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. పలు ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కాళ్లను దృఢంగా ఉంచుకోవచ్చు. కాళ్లలో ఉండే కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### చికెన్..

చికెన్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. అయితే చికెన్‌లో లెగ్ పీస్‌లను తింటుంటారు. ప్రోటీన్లు కావాలంటే చికెన్ బ్రెస్ట్ పీస్‌లను తినాలి. లెగ్ పీస్‌లకు కొవ్వు బాగా ఉంటుంది. కనుక లెగ్ పీస్‌లను తినకూడదు. బ్రెస్ట్ పీస్‌లలో ప్రోటీన్లు ఉంటాయి. కనుక బ్రెస్ట్ పీస్‌లను తింటే కండరాలకు బలం కలుగుతుంది. ముఖ్యంగా కాళ్లలో ఉండే కండరాలు నిర్మాణం అవుతాయి. కండరాలు దృఢంగా మారుతాయి. అదేవిధంగా పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతోపాటు కండరాలకు బలం కలుగుతుంది. పెరుగును తింటున్నా కూడా కాళు బలంగా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. పెరుగులో ఉండే ప్రొబయోటిక్ ఆహారాలు, ప్రోటీన్లు కండరాలకు మేలు చేస్తాయి. కనుక పెరుగును రోజూ తినాలి.

### పనీర్..

పనీర్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. పనీర్ ద్వారా మనకు ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో కండరాల నిర్మాణం జరుగుతుంది. కాళ్లు బలహీనంగా ఉన్నవారు పనీర్ ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కాళ్లలోని కండరాలు దృఢంగా మారుతాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే పాలకూరను తినడం వల్ల కూడా కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల శరీరానికి కావల్సిన క్యాల్షియం లభించడంతోపాటు ప్రోటీన్లు కూడా అందుతాయి. దీంతో కాళ్లు దృఢంగా మారుతాయి. అలాగే కాళ్లు బలంగా మారాలంటే చిలగడదుంపలను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ప్రోటీన్లను, శక్తిని అందిస్తాయి.

### చియా విత్తనాలు..

ఇక సముద్రపు చేపలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు ఈ చేపలను తింటే మంచిది. దీంతో మన శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కండరాల నిర్మాణానికి ఎంతగానో దోహదం చేస్తాయి. దీంతో కాళ్లు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. అలాగే క్వినోవాను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో శక్తిని అందిస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. ప్రోటీన్లను అందిస్తాయి. దీని వల్ల కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా చియా విత్తనాలను కూడా తినవచ్చు. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కాళ్లను బలంగా మారుస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల కాళ్లు బలంగా మారుతాయి. శరీరానికి కూడా శక్తి లభిస్తుంది.

# రాత్రి భోజనం అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుందా అయితే అందుకు కారణాలు ఇవే



ప్రస్తుత తరుణంలో జీర్ణ సమస్యలు అనేవి చాలా మందికి కామన్ అయిపోయాయి. అప్పుడే పుట్టిన శిశువులు కూడా జీర్ణ సమస్యల బారిన పడుతున్నారు. గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం, మలబద్దకం, గుండెల్లో మంటగా అనిపించడం.. ఇలాంటివన్నీ జీర్ణ సమస్యలుగా చెప్పవచ్చు. అయితే వీటిల్లో ఒకటి వచ్చిందంటే మిగిలినవి కూడా ఆటోమేటిగ్గా వచ్చేస్తాయి. కనుక ఏ జీర్ణ సమస్య వచ్చినా దాన్ని తగ్గించుకోవాలి. లేదంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. ఇక చాలా మందికి రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తుంటాయి. అయితే ఇందుకు పలు ప్రధాన కారణాలు ఉంటాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొవ్వు పదార్థాలను తినడం..

రాత్రి పూట చాలా మంది కొవ్వు పదార్థాలను తింటుంటారు. అయితే వీటిని రాత్రి పూట తినకూడదు. రాత్రి భోజనంలో కొవ్వు పదార్థాలను తింటే అవి సరిగ్గా జీర్ణం కావు. పేగుల్లో కదలికలు సరిగ్గా ఉండవు. జీర్ణాశయంలోనే కొవ్వు పదార్థాలు ఎక్కువ సమయం పాటు ఉంటాయి. ఇలా దీర్ఘకాలంలో రాత్రి పూట కొవ్వు పదార్థాలను తినడం వల్ల కడుపు ఉబ్బరం వస్తుంది. దీన్ని అజీర్తి కారణంగా వచ్చిన కడుపు ఉబ్బరం అని చెప్పవచ్చు. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఈరకంగా కడుపు ఉబ్బరం వస్తుంది. ఇక కొందరికి పాలు లేదా పాల ఉత్పత్తులు పడవు. పాలలో ఉండే లాక్టోజ్ అనే పదార్థం కారణంగా ఆయా ఉత్పత్తులను తీసుకున్నప్పుడు సరిగ్గా జీర్ణం కావు. ఇవి గ్యాస్ ట్రబుల్ ను కలగజేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. మీరు పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకున్నప్పుడు కడుపు ఉబ్బరం వస్తుంటే వాటి వల్లే ఆ సమస్య వస్తుందని గమనించాలి.

### ఫైబర్‌ను తీసుకోవడం..

కొందరికి ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకుంటే పడదు. అజీర్తి, గ్యాస్ ఏర్పడుతాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకుంటే కడుపు ఉబ్బరం ఏర్పడితే ఆయా ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే శీతల పానీయాలు, సోడాలను తాగడం వల్ల కూడా కొందరికి పడవు. ఫలితంగా గ్యాస్ ట్రబుల్ సమస్య ఏర్పడుతుంది. ఇది పొట్ట ఉబ్బరాన్ని కలగజేస్తుంది. అదేవిధంగా సోడియం అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా సరిగ్గా జీర్ణం అవకపోతే గ్యాస్ ఏర్పడి పొట్టలో ఉబ్బరం వస్తుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి.

### అతిగా భోజనం చేయడం..

కొందరు అతిగా భోజనం చేస్తుంటారు. రాత్రిపూట సహజంగానే వారు ఎక్కువ ఆహారం తింటుంటారు. అయితే ఇలా చేయడం మంచిది కాదు. ఇది గ్యాస్, అజీర్తిని కలగజేస్తుంది. దీంతో కడుపు ఉబ్బరం కూడా వస్తుంది. రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. అలాగే వీలైనంత త్వరగా భోజనం చేయాలి. ఇలా పలు సూచనలు పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకోవడం మానేస్తే కడుపు ఉబ్బరం సమస్య నుంచి బయట పడవచ్చు. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుంటే కడుపు ఉబ్బరం నుంచి బయట పడవచ్చు. దీంతో గ్యాస్ సమస్య కూడా తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# ఎన్‌టీపీసీ లాభం 5,169 కోట్లు



విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్‌టీపీసీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.5,169.69 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.5,208.87 కోట్ల లాభంతో పోలిస్తే స్వల్పంగా తగ్గినట్లు పేర్కొంది. పన్నులకు అధికంగా నిధులు వెచ్చించడంవల్లనే లాభాలపై ప్రభావం చూపాయని పేర్కొంది. కంపెనీ ఆదాయం ఈసారి రూ.45,597.95 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది.

**ఐసీఐసీఐ ఆకర్షణీయం**

ఐసీఐసీఐ బ్యాంక్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.11,792 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.10,272 కోట్లతో పోలిస్తే 15 శాతం వృద్ధిని కనబరిచింది. బ్యాంక్ ఆదాయం కూడా రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.3 శాతం నుంచి 1.96 శాతానికి తగ్గగా, అలాగే నికర ఎన్‌పీఏలు కూడా 0.44 శాతం నుంచి 0.42 శాతానికి దిగొచ్చాయి.

## ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 15 శాతం వృద్ధి.. ఎన్పీఏల్లో పురోగతి ఇలా




ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో నికర లాభం 15 శాతం పెంచుకుంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 తృతీయ త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభం రూ.11,792 కోట్లు (15శాతం) గడించింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.10,272 కోట్ల నికర లాభం గడించింది. వివిధ రూపాల్లో బ్యాంకు ఆదాయం రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు పెరిగింది. 2023-24 తృతీయ త్రైమాసికంలో బ్యాంకు వడ్డీ ఆదాయం రూ.36,695 కోట్లు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.41,300 కోట్లకు పెరిగింది. బ్యాంకు స్థూల మొండి బకాయిలు (ఎన్పీఏ) 2.3 నుంచి 1.96 శాతానికి తగ్గాయి. నికర మొండి బకాయిలు (ఎన్పీఏ) 0.44 నుంచి 0.42 శాతానికి దిగి వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో క్యాపిటల్ అడిక్వసీ రేషియో 14.61 నుంచి 14.71 శాతానికి పెరిగింది.

## యూజ్డ్ కార్లలో మారుతి స్విఫ్ట్‌దే హవా..!



కరోనా మహమ్మారి తర్వాత అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. వెసులుబాటు ఉన్నవారు కొత్త కార్లు కొనుగోలు చేస్తే, ఆ అవకాశం లేని వారు యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నారు. 2024 యూజ్డ్ కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి స్విఫ్ట్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలోని మెట్రో పాలిటన్ నగరాలు, నాన్ మెట్రో నగరాల పరిధిలో అత్యధికంగా 'స్విఫ్ట్' కారుకు డిమాండ్ ఎక్కువగా ఉందని కార్స్24ఎస్ 'గేర్ ఆఫ్ గ్రోత్: 2024 ఇండియన్ యూజ్డ్ కార్ల మార్కెట్ నివేదిక'పేర్కొంది. మారుతి సుజుకి స్విఫ్ట్ తర్వాత హ్యుండాయ్ శాంట్రో, టాటా టియాగో ఎన్ఆర్‌జీ, మారుతి సుజుకి వ్యాగన్-ఆర్ తదితర యూజ్డ్ కార్లకు గిరాకీ బాగానే ఉంది. 2023లో 46 లక్షల యూనిట్లు అమ్ముడైన యూజ్డ్ కార్ల మార్కెట్ 2030కల్లా 10.8 మిలియన్ యూనిట్లకు చేరుతుంది. యూజ్డ్ కార్ల మార్కెట్‌లో 2024లో మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ టాప్‌లో నిలిచాయి. 2023తో పోలిస్తే గతేడాది కార్ల సేల్స్ ఐదు రెట్లు పెరిగాయి. 2023లో మాదిరిగానే 2024లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు గణనీయంగానే అమ్ముడయ్యాయి. గతేడాది మొత్తం యూజ్డ్ కార్ల విక్రయంలో ఎస్‌యూవీల వాటా 16.7 శాతంగా ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు ఫేవరెట్లుగానే ఉన్నాయి. యూజ్డ్ కార్ల విక్రయాల్లో మహారాష్ట్ర 16.4శాతం, ఉత్తరప్రదేశ్ 11.7శాతం, ఢిల్లీ 13.8 శాతం వాటా కలిగి ఉన్నాయి. కొత్త కార్ల విక్రయాలు, యూజ్డ్ కార్ల విక్రయాలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. సగటున కొత్త కార్ల విక్రయాలు 32శాతం వృద్ధి చెందితే, యూజ్డ్ కార్ల సేల్స్ 24 శాతంగా ఉన్నాయి. ధరలు పెరుగుతున్నా, కొనుగోలుదారులు తమ బడ్జెట్‌లోనే యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నా క్వాలిటీతో రాజీ పడటం లేదని ఆ నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి తర్వాత షేర్డ్ ట్రాన్స్‌పోర్ట్‌తో పోలిస్తే సేఫ్టీ, సౌకర్యం కోసం పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్న వారు 12 శాతం మంది ఉంటారని ఆ నివేదిక సారాంశం.

## బంగారం 83,000

**రికార్డు స్థాయికి చేరుకున్న పదిగ్రాముల ధర**



బంగారం భగభగమండుతున్నది. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి ధర మరో శిఖరానికి చేరుకున్నది. వరుసగా ఎనిమిది రోజులుగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ ఏకంగా రూ.83 వేల మైలురాయిని అధిగమించింది. ఈ చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులతో దేశీయంగా డిమాండ్ ఊపందుకున్నదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పద్రిగాముల బంగారం ధర రూ.200 ఎగబాకి రూ.83,100 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.82,900గా ఉన్నది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర రూ.200 అధికమై రూ.82,700 పలికింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.330 ఎగబాకి రూ.82,420కి చేరుకోగా, 22 క్యారెట్ ధర మరో రూ.300 అధికమై రూ.75,500గా నమోదైంది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. కిలో వెండి ఏకంగా రూ.500 అధికమైంది. బులియన్ మార్కెట్లో వెండి రూ.94 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో కూడా వెండి రూ.1,000 అధికమై రూ.1,05,000 పలికింది.

# బ్యాంకులకు నిధులు కటకట!



**3 లక్షల కోట్లకు చేరిన లోటు**

ఏ పని ముట్టుకోవాలన్న డబ్బే ప్రధానం. కానీ ఈ డబ్బును రుణాలుగా ఇచ్చే బ్యాంకుల వద్ద నగదు కొరత తారా స్థాయికి చేరుకున్నది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు నిధుల లేమితో సతమతమవుతున్నాయి. నిధులు లభించకపోవడంతో భారీ ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వడానికి జంకుతున్నాయి. దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థ లిక్విడిటీ లోటు పదేండ్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ లోటు రూ.3.3 లక్షల కోట్లు(38.2 బిలియన్ డాలర్లు)గా ఉన్నట్లు బ్లూంబర్గ్ ఎకానమి ఇండెక్స్‌లో వెల్లడించింది. 2010 తర్వాత నగదు కొరత ఇంతటి స్థాయిలో ఉండటం ఇదే ప్రథమం.

**బ్యాంకింగ్ మార్జిన్లపై ప్రభావం**

నిధులు లేక సతమతమవుతున్న బ్యాంకు లు తమ మార్జిన్లపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు విశ్లేషకులు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ గణనీయంగా పడిపోతుండటం, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు భగ్గుమంటుండటంతోపాటు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు లిక్విడిటీ తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు అంచనావేస్తున్నారు. రూపాయి పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి రిజర్వు బ్యాంక్ తనవద్దనున్న డాలర్లను విక్రయిస్తున్నది. అలాగే వేరియబుల్ రేపోరేటు వేలాన్ని నిర్వహిస్తున్నది. బ్యాం కింగ్ వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకు రోజువారిగా వేలం నిర్వహిస్తున్నది. గడిచిన పదిహేను రోజుల్లోనే రెండుసార్లు నిర్వహించిన వేలం ద్వారా రూ.1.45 లక్షల కోట్ల నిధులను మార్కెట్లోకి చొప్పించింది.

**ఆర్థిక రంగానికి చేటు**

నిధులు లేక బ్యాంకులు సతమతమవుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థకు చేటు చేయనున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసుకుంటున్న భారత ఆర్థిక వ్యవస్థకు బీటలు పడే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు. అతిపెద్ద బ్యాంకులు తమ రుణాలు ఇవ్వడానికి వెనుకంజ వేసే అవకాశాలుండటంతో అతిపెద్ద ప్రాజెక్టులు నత్తనడకన సాగే ప్రమాదం ఉన్నదంటున్నారు. మరోవైపు డిపాజిట్లు అంతంత మాత్రంగానే ఉండటంతో బ్యాంకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థలు నగదు కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో ఎన్‌బీఎఫ్‌సీలు అత్యధిక వడ్డీకి రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిధుల కొరత రాకుండా పలు చర్యలు తీసుకోవాలి.

# ఆర్థిక మంత్రి జాన్ మథాయి రాజీనామాకు దారి తీసిన కేంద్ర బడ్జెట్ లీక్ నార్త్ బ్లాక్‌లో బడ్జెట్ ముద్రణ ఎప్పటినుంచంటే




వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధం అయ్యారు. శుక్రవారం సంప్రదాయం ప్రకారం హల్వా వేడుకలో పాల్గొని ఆర్థికశాఖ అధికారులకు హల్వా పేరుపేరున పంపిణీ చేశారు. హల్వా వేడుకతో నార్త్‌బ్లాక్‌లో గల బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో బడ్జెట్ ముద్రిస్తారు. బడ్జెట్‌ను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే వరకూ బడ్జెట్ తయారీలో నిమగ్నమైన అధికారులు, సిబ్బంది నార్త్‌బ్లాక్‌లోనే ఉంటారు. నార్త్ బ్లాక్‌లో గల ప్రభుత్వ ప్రెస్.. ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్య ఉంటుంది. నార్త్‌బ్లాక్‌లోని ప్రభుత్వ ప్రెస్‌లోనే అన్ని వేళ్లలో బడ్జెట్ ముద్రణ జరుగలేదు. ఎందుకిలా జరిగిందో తెలుసుకుందామా..?! భారత్ రిపబ్లిక్‌గా మారిన తర్వాత 1950లో మింట్‌రోడ్‌లోని రాష్ట్రపతి భవన్‌లో ప్రెస్ ఉండేది. అదే ఏడాది రాష్ట్రపతి భవన్ ప్రెస్ నుంచి కేంద్ర బడ్జెట్ లీక్ అయ్యింది. అప్పటి వరకూ కొన్నేండ్లుగా రాష్ట్రపతి భవన్ ప్రెస్‌లోనే బడ్జెట్ ప్రింటయినా రహస్య గోప్యత ఉల్లంఘన జరుగలేదు. 1950లో బడ్జెట్ లీక్ అయిన తర్వాత దేశానికి అత్యంత ముఖ్యమైన బడ్జెట్ పత్రాలు మరింత సురక్షిత ప్రదేశంలో ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ పత్రాలు లీక్ కావడంతో అప్పటి ఆర్థిక మంత్రి జాన్ మథాయి శక్తిమంతుల ప్రయోజనాలు కాపాడుతున్నారని విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు. ప్రణాళికా సంఘానికి నిరసనగా జాన్ మథాయి తన పదవికి రాజీనామా చేశారు. 1980లో బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌ను నార్త్ బ్లాక్‌లోని ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్యకు మార్చారు. కేంద్ర బడ్జెట్ తయారీ అత్యంత సురక్షితం, గోప్యంగా సాగేది. ఈ సెక్యూరిటీని మరింత పెంచారు. బడ్జెట్ ప్రింటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి 'లాక్-ఇన్- పీరియడ్' అమల్లోకి వస్తుంది. అంటే ఆర్థికశాఖ అధికారులు, సిబ్బంది నార్త్ బ్లాక్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లోనే ఉండిపోతారు. వారికి బయటి ప్రపంచంతో సంబంధాలు ఉండవు. ఫోన్లను కూడా లోపలికి అనుమతించరు. పార్లమెంట్‌కు కేంద్ర బడ్జెట్ సమర్పించిన తర్వాతే వారు బయటకు వస్తారు.

# రిపబ్లిక్ డే డిస్కౌంట్.. రిలయన్స్ డిజిటల్‌లో రూ.67,499లకే మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా



గతేడాది మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్‌ను గతేడాది భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ నేపథ్యంలో విక్రయాలను ప్రోత్సహించడానికి వీలుగా ఈ మోటరోలా ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్ ధరపై భారీ డిస్కౌంట్ అందిస్తోంది. 12జీబీ ర్యామ్‌తోపాటు క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్3 ప్రాసెసర్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా లాంచింగ్ ధర రూ.99,999. కాగా, ఇప్పుడు రూ.79,999లకే సొంతం చేసుకోవచ్చు. 50-మెగా పిక్సెల్ డ్యుయల్ ఔటర్ కెమెరా, 32- మెగా పిక్సెల్ ఇన్నర్ కెమెరా సెటప్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్‌ను రిలయన్స్ డిజిటల్ స్టోర్లలో కొనుగోలు చేస్తే రూ.10 వేల డిస్కౌంట్ అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్ ఇండియా సేల్ ఈ నెల 26తో ముగుస్తుంది. దీంతోపాటు రూ.6,999 విలువ గల మోటో బడ్స్ ం కూడా అందిస్తోంది. ఈ ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంక్, బీవోబీ కార్డ్, ఫెడరల్ బ్యాంకు కార్డులపై రూ.2,500 వరకూ డిస్కౌంట్‌తో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ రూ.67,499లకు సొంతం చేసుకోవచ్చు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ గతేడాది జూలైలో ఆవిష్కరించారు. క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్‌గా అందుబాటులో ఉంది. ఈ ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం (1080ఐ2640 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ పోలెడ్ ఇన్నర్ డిస్‌ప్లే విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 4- అంగుళాల కవర్ డిస్‌ప్లే (1080ఐ1272 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ పోలెడ్ ప్యానెల్ విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 2ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. ఈ కెమెరాలు ఫోల్డబుల్ ఔట్‌సైడ్‌గా నిలుస్తాయి. 32-మెగా పిక్సెల్ కెమెరా ఇన్‌సైడ్ ఉంటుంది. ఈ ఫోన్ 5జీ, 4జీ ఎల్‌టీఈ, వై-ఫై 6ఈ, బ్లూటూత్ జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ కనెక్టివిటీ, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటది. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్, 15వాట్ల వైర్‌లెస్ చార్జింగ్, 5వాట్ల రివర్స్ వైర్‌లెస్ చార్జింగ్ మద్దతుతో 4,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది ఫోన్.

# అదానీకి శ్రీలంక సర్కారు షాక్!




**విద్యుత్ కొనుగోలు ఒప్పందం రద్దు?**

విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబం?ధించి ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పిందన్న ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు తాజాగా మరో షాక్ తగిలింది. ఆ ఆరోపణల నేపథ్యంలో శ్రీలంక కూడా తమ దేశంలో అదానీ గ్రీన్ ఎనర్జీ నిర్మిస్తున్న పవన విద్యుత్ ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించినట్లు అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎఫ్‌పీ కథనం పేర్కొంది. అంతేకాదు, గత ఏడాది మే నెలలో అదానీ గ్రీన్ ఎనర్జీతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ దేశ విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారని తన కథనంలో వెల్లడించింది. శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని మన్నార్, పూణెరిన్‌లో మొత్తం 484 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ఆ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను 20 ఏళ్ల పాటు కొనుగోలు చేసేందుకు ఆ దేశ మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అదంతా అవాస్తవం: అదానీ గ్రూప్ ఈ వార్తలను ఖండించింది. అవి పూర్తిగా తప్పుడు, పక్కదోవ పట్టించే కథనాలేనని తన ప్రకటనలో పేర్కొంది. "ప్రాజెక్టు పూర్తిగా రద్దు కాలేదు. సాధారణ సమీక్ష ప్రక్రియలో భాగంగా శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం గత సర్కారు హయాంలో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పంద చార్జీలను పునః సమీక్షించాలని నిర్ణయించింది. శ్రీలంక పునరుత్పాదక రంగంలో 100 కోట్ల డాలర్ల (రూ.8,600 కోట్లు) పెట్టుబడులు పెట్టడంతో పాటు ఆ దేశ హరిత ఇంధన రంగం, ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించే విషయంలో తమ గ్రూప్ కట్టుబడి ఉంద"ని అదానీ గ్రూప్ అధికారిక ప్రతినిధి పేర్కొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com